రాజ్యాంగంపై దాడి.. ప్రధాని మోదీపై రాహుల్ ఫైర్..




# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


సుప్రీంకోర్టులో వాదనల కోసమే అభిషేక్ మను సింఘ్వీకి రాజ్యసభ సీటు

సీఎం రేవంత్‌రెడ్డి




సూర్యాపేట | సోమవారం 19-8-2024 | ఎడిటర్ : కామళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 176 | పేజీలు : 4 | వెల : రూ.1/-


# హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిది

**కాంగ్రెస్‌కు అధికారంలోకి రావడంలో బోసురాజు క్రియాశీల పాత్ర**

**రాబోయే ఎన్నికల్లో క్షత్రియులకు టికెట్లు ఇస్తాం**

**క్షత్రియ సేవా సమితి అభినందన సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**

హైదరాబాద్ సర్వతోముఖాభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజులకు శ్రమ, పట్టుదల ఎక్కువని, వారు ఏ రంగంలోనైనా రాణిస్తారని కొనియాడారు. సినీ రంగంలో కృష్ణంరాజు ఉన్నత స్థాయికి ఎదిగితే.. ఇప్పుడు ఆయన వారసుడు ప్రభాస్ హాలీవుడ్‌తో పోటీపడేలా రాణిస్తున్నారని ఉదహరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో బోసురాజు అత్యంత క్రియాశీల పాత్ర పోషించారని చెప్పారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోయినా పార్టీ విజయం కోసం బోసురాజు కష్టపడి పనిచేశారని, అందుకే ఆయనకు రాహుల్ గాంధీ మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో క్షత్రియులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్షత్రియుల తరపున శ్రీనివాసరాజును తమ ప్రభుత్వంలో సలహాదారుగా నియమించామని, యంగ్ ఇండియా సిల్ యూనివర్సిటీ కో-చైర్మన్‌గా శ్రీనిరాజును నియమించామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని క్షత్రియులకు పిలుపునిచ్చారు. క్షత్రియభవన్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడంతోపాటు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కర్ణాటక మంత్రి బోసురాజు, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు



# పబ్‌లు, స్పా సెంటర్లపై పోలీస్ అటాక్



**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**

హైదరాబాద్ నగరంలోని పబ్‌లలో ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కాగా జూబ్లీహిల్స్‌లోని పబ్స్ లో నిర్వహించిన తనిఖీల్లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 12 బృందాలు పాల్గొని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని పబ్‌లలో డ్రగ్స్ సేవించిన 50మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ నేపథ్యంలో డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానంతో స్పాట్ డ్రగ్ టెస్టింగ్ చేశారు. పబ్‌లలో ఎవరైన డ్రగ్స్ సంబంధిత నేరాలకు పాల్పడితే ఆ పబ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లోని పబ్స్‌పై నిరంతరం నిఘా ఉంటుందని, పబ్‌లలో డ్రగ్స్ సంబంధిత నేరాలపై సమాచారం ఇవ్వాలంటే 8712659638 నంబర్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ డ్రైవ్ లో భాగంగా ఇటువంటి తనిఖీలు మరిన్ని జరుగుతాయని ఆయన తెలిపారు. కస్టమర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అనుమతించాలని, పబ్ సిబ్బంది ఎవరైనా డ్రగ్ సంబంధిత నేరాలకు పాల్పడితే ఆ పబ్ లైసెన్స్ రద్దు చేస్తామని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**

హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.భవిష్యత్ తరాలకు పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలని అభిప్రాయపడ్డారు. పాపన్న గౌడ్ జయంతి రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యాటక కేంద్రం నిర్మాణానికి రూ.4.70 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.దీని బాధ్యత మంత్రి పొన్నం ప్రభాకర్ అని సూచించారు. ఇక అంతేకాదు.. సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి ప్రజలకు తెలిసేలా పాకెట్ పుస్తకాలను ముద్రిస్తామని కీలక ప్రకటన చేశారు. ఇందిరమ్మ రాజ్యానికి కూడా సర్వాయి పాపన్న ఆలోచనలే మార్గదర్శకం అని అన్నారు. సర్దార్ పాపన్న చరిత్ర చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. గోల్కొండను కూడా దాదాపు 6 సంవత్సరాల కాలం పాటు పాలించాడంటే చాలా గొప్ప వీరుడనే చెప్పాలి.



# రుణమాఫీ పేరుతో మోసం..

## రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**


బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్%ా% ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖరాశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ గుర్తు చేస్తూ.. అమలులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వివరించారు. తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో మోసం చేసిందని చెప్పారు.రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరపున ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని.. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరపున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారని, కానీ ఈ ప్రభుత్వం అనేక షరతులు పెట్టి 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఇప్పటికే రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని కేటీఆర్ చెప్పారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు ఖర్చయిందని..ఏకంగా 36 లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ది చేకూరిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్టు రెండు లక్షల రుణమాఫీ పూర్తయితే.. లబ్దిదారుల సంఖ్యతోపాటు రుణమాఫీ మొత్తం పెరగాలి, దాదాపు రెట్టింపు కావాలి. కానీ కేవలం 17,900 కోట్లతో రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేశామనడం ముఖ్యమంత్రి డొల్లవాదనకు నిదర్శనమన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకపోతే తాము వారి తరపున పోరాడుతామని స్పష్టం చేశారు.



# తెలంగాణకు ఐదు రోజులపాటు వర్ష సూచన..



# బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోం

ఆ ఖర్మ బీజేపీకి లేనే లేదు

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలు

ప్రజలను డైవర్ట్ చేసేందుకే విలీనం అంశం

రైతు రుణమాఫీపై నిలదీస్తున్న జనం

బండి సంజయ్ హాట్ కామెంట్స్



# మంకీపాక్స్‌పై ప్రధాని మోడీ అప్రమత్తం

## అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష



# మంకీపాక్స్‌పై ప్రధాని మోడీ అప్రమత్తం

ఢిల్లీ: పలు దేశాల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్న మంకీపాక్ భారత్‌లోకి రాకుండా అడ్డుకునడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ఈ వ్యాధిపై ప్రపంచ దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డా.పీకే మిశ్ర నేతృత్వంలోని అధికారులతో బృందంతో ప్రధాని ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌ని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అధికారులు సమీక్షించారు.

మోదీ మాట్లాడుతూ.. "రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలి. ఈ ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా 15,600 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే మంకీపాక్స్‌తో 537 మంది మృతి చెందారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించింది. భారత్‌లో ఈ ఏడాది ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలేదు" అని తెలిపారు. ఆఫ్రికాలోని అనేక రాష్ట్రాల్లో మంకీపాక్స్ విస్తరిస్తున్న దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ.. ను పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్ గా ప్రకటించింది.

కేసులను సత్వరమే గుర్తించాలి..

కేసులను సత్వరమే గుర్తించేందుకు నిఘా పెంచాలని, సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులను ఆదేశించారు. ముందస్తు రోగ నిర్ధారణ కోసం టెస్టింగ్ ల్యాబ్స్‌ని సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం 32 ల్యాబ్‌లను పరీక్షల కోసం రెడీ చేశారు. వ్యాధిని అడ్డుకోవడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. మంకీపాక్స్ లక్షణాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని చెప్పారు.


# రాజ్యాంగంపై దాడి.. ప్రధాని మోదీపై రాహుల్ ఫైర్..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మోదీ రాజ్యాంగంపై, రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తున్నారని అన్నారు. ఉన్నత ఉద్యోగాల్లో లేటరల్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను బహిరంగంగానే లాక్కుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగా నియామకం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ద్వారా కాకుండా.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ద్వారా జరుగుతోందని ఆరోపించారు. అత్యున్నత బ్యూరోక్రసీ వ్యవస్థతో పాటు దేశంలోని అన్ని అత్యున్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం లేదని తాను ఎప్పటినుంచో చెబుతూ వస్తున్నానని, ఆ వ్యవస్థను మెరుగుపరచడానికి బదులు, లేటరల్ ఎంట్రీ ద్వారా అణగారిన వర్గాలకు అత్యున్నత స్థానాల్లో చోటులేకుండా చేస్తున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేటరల్ విధానం యుపిఎస్‌సికి సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన ఎంతోమంది యువత హక్కులను దోచుకునేలా ఉందన్నారు. ఈ విధానాన్ని అణగారిన వర్గాలకు చెందాల్సిన రిజర్వేషన్లను లాక్కోవడంతో పాటు సామాజిక న్యాయంపై దాడిగా రాహుల్ పేర్కొన్నారు.

ఆ విధానానికి వ్యతిరేకం-రాహుల్ గాంధీ

లేటరల్ విధానం ద్వారా కేంద్రప్రభుత్వం ఐఏఎస్‌లను ప్రైవేటీకరిస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లను అంతం చేయడానికి ఇది మోదీ ఇచ్చిన హామీగా పేర్కొన్నారు. కీలకమైన ప్రభుత్వ పదవుల్లో బయట వ్యక్తులను కూర్చోబెట్టడం ద్వారా కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఎలాంటి దోపిడీ చేస్తారో చెప్పడానికి సెబీ ఉదాహరణ అని రాహుల్ గాంధీ తెలిపారు. ప్రయివేట్ రంగం నుండి వచ్చిన వ్యక్తిని మొదటిసారి చైర్‌పర్సన్‌గా నియమించారని ఆయన అన్నారు. ఇలాంటి చర్యల కారణంగా పరిపాలనా నిర్మాణం, సామాజిక న్యాయం రెండూ దెబ్బతింటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

నిరసనలకు అఖిలేష్ పిలుపు..



యూపీఎస్సీలో లేటరల్ విధానాన్ని సమాజ్‌వాదీ, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీలు వ్యతిరేకించాయి. ఈ పథకానికి వ్యతిరేకంగా అక్టోబర్ 2న పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేయడాన్ని సహించబోమన్నారు. మరోవైపు బీఎస్పీ చీఫ్ మాయావతి సైతం లేటరల్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ప్రస్తుతం ఉన్న అధికారులతో పాటు యువత భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి అవకాశాలు లేకుండా చేస్తుందని మాయవతి పేర్కొన్నారు. 45 ఉన్నత ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ నిర్ణయం సరికాదన్నారు. ఎలాంటి నియమాక ప్రక్రియ లేకుండా ఖాళీలను భర్తీ చేయడం సరికాదని.. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని మాయావతి పేర్కొన్నారు.

# ప్రభాస్ లేకుండా బాహుబలిని ఊహించలేము : సీఎం రేవంత్

హైదరాబాద్ లో క్షత్రియ సేవా సమితి నిర్వహించిన అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. క్షత్రియులు గెలుపుకు, నమ్మకానికి మారుపేరని అన్నారు. క్షత్రియులు కష్టపడే గుణం కారణంగా ఎక్కడైనా విజయం సాధించవచ్చన్నారు.

ఇదే సామాజికవర్గానికి చెందిన ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. ప్రపంచాన్ని మన తెలుగు చిత్ర పరిశ్రమ వైపు తిప్పింది మన బాహుబలి అని.. ప్రభాస్ లేకుండా బాహుబలిని ఊహించలేము అని తెలిపారు. ఈ సందర్భంగా దివంగత నటుడు కృష్ణంరాజుతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

"నాకంటే గొప్పవాళ్లు వేదిక ముందు వినయంగా ఉన్నారు. అదీ క్షత్రియుల గొప్పతనం, కొంపల్లిని పెద్ద నగరంగా చేసింది క్షత్రియులే. మీడియాలో కూడా రాజులే రాణిస్తున్నారు. వారు ఏ రంగంలోకి వచ్చినా రాణిస్తారు. కృష్ణంరాజు పేరు లేకుండా తెలుగు సినిమా పేరు చెప్పలేం. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. బాలీవుడ్లో సత్తా చాటిన దర్శకుడు రామ్గోపాల్ వర్మ నాకు మంచి మిత్రుడు. హాలీవుడ్ రేంజ్ సినిమా బాహుబలిని ప్రభాస్ లేకుండా ఊహించలేం.



విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజును ప్రభుత్వ సలహాదారుగా నియమించాం.. వారి ద్వారా మీరు నన్ను కలవొచ్చు. అల్లూరి సీతారామరాజు, కుమరం భీం స్ఫూర్తితో కొన్నేళ్లుగా పోరాడి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. ఫ్యూచర్ సిటీలో రాజులు పెట్టుబడులు పెట్టండి.. మా ప్రభుత్వ సహకారం ఉంటుంది. క్షత్రియ భవన్ కోసం తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుంది. మళ్లీ క్షత్రియ భవన్లో కలుద్దాం" అని సీఎం రేవంత్ అన్నారు.

# ఐఫోన్ పిచ్చితో ఏం చేశాడంటే

ఫోన్లలో రారాజు ఐ-ఫోన్. మొబైల్ ధర కూడా అంతేలా ఉంటుంది. మంచి ఫీచర్స్, యాంటీ వైరస్ ఉండటంతో సాధారణ ఫోన్ల కన్నా రెట్టింపు ధర ఉంటుంది. కొత్త మోడల్ రిలీజ్ అయ్యిందంటే చాలు.. ఐ ఫోన్ లవర్స్ వెయిట్ చేసి మరి కొనుగోలు చేస్తారు. ఐ ఫోన్ అనేది స్టేటస్ సింబల్. మిడిల్ క్లాస్ పీపుల్ కొనడం, వాడటం సాధ్యం కాదు. మరి పూలు విక్రయించే వారు కొనడం సాధ్యమేనా.. లేదు.. కానీ ఓ యువకుడు మొబైల్ కోసం పట్టుబట్టాడు.

పూలు విక్రయిస్తూ..

ఆ యువకుడి తల్లి గుడి వద్ద పూలు విక్రయిస్తోంది. ఆమెకు కుమారుడు ఉన్నాడు. యువకుడికి ఐ ఫోన్ పిచ్చి పట్టుకుంది. మొబైల్ కొనుగోలు చేయాలని తల్లిపై ఒత్తిడి తీసుకొచ్చాడు. ఫోన్ అంటే ఫర్లేదు.. కానీ మొబైల్ ధర తెలిసి షాక్‌నకు గురైంది. వద్దులే అని చెప్పింది. కుమారుడు వినిపించుకోలే.. అతనికి ఉన్న ఏకైక అస్త్రం ప్రయోగించాడు. అన్నం తినడం మానేశాడు. అలా ఒకటి కాదు రెండు కాదు.. మూడు రోజుల నుంచి అన్నం తినడం లేదు. దాంతో చేసేదేమీ లేక ఐ ఫోన్ కొనిచ్చేందుకు ఆ తల్లి ఒప్పుకుంది. మొబైల్ కోసం ఇచ్చిన డబ్బులను సంపాదించి పెట్టాలని కుమారుడికి షరతు విధించింది. అందుకు కుమారుడు అంగీకరించడంతో కల నెరవేరింది.


షాపునకు రాగా..?

మొబైల్ కొనుగోలు చేసేందుకు తల్లి, కుమారుడు వచ్చారు. ఐ ఫోన్ కొనుగోలు చేసేందుకు రాగా ఇంటర్వ్యూ చేశారు. వారి గురించి తెలిసి ఆశ్చర్యపోయారు. 'నేను గుడి బయట పూలు విక్రయిస్తా. ఐ ఫోన్ కావాలని కొడుకు అడిగాడు. అంత డబ్బు పెట్టలేమని చెప్పా. గత మూడురోజుల నుంచి అన్నం తినడం మానేశాడు. ఆ క్రమంలో మొబైల్ కొనేందుకు ఇక్కడికి వచ్చా అని' ఆ తల్లి వివరించారు. ఆ వీడియోను సోషల్ మీడియా ఎక్స్‌లో షేర్ చేశారు. ఇంకేముంది ఆ వీడియో వైరల్ అయ్యింది. ఆ యువకుడి తీరును నెటిజన్లు తప్పు పట్టారు.



కష్టం తెలియదు

యువత విలువ, ప్రాధాన్యం లేకుండా ఉంటున్నారు. అందుకోసమే ఇలా కోరికలు కోరుతున్నారని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల వద్ద ఇంత డబ్బు ఉండదు. నా కొడుకు అన్నం తినడం మానేస్తే.. నా సరుకులు మిగిలిపోతాయి అని ఓ యూజర్ సెటైర్లు వేశాడు. ఆ తల్లిని చూస్తే జాలి వేస్తోంది. కుమారుడికి మాత్రం అదేం పట్టదు. ఆ డబ్బుల కోసం తల్లి ఎంత కష్టపడిందో తెలియడం లేదని మరొకరు రాసుకొచ్చారు.



# మహిళల రక్షణలో భాధ్యులవ్వాలి

## ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ శిఖాగోయెల్

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**
సురక్షిత సమాజం కోసం రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతు తెలుపాలని, మహిళల రక్షణలో బాధ్యులు కావాలని వింగ్ డీజీ శిఖాగోయెల్ ఎక్స్ వేదికగా కోరారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న నేరాలపై స్వీయ అవగాహన అవసరమని తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించే విషయాల గురించి తెలుసుకోవాలని సూచించారు. గృహహింస, లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తమ పరిసరాల పరిధిలో ఎవరైనా అలా చేస్తే.. డయల్ 100కు కాల్ చేయాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరిగే నేరాలు, లైంగిక వేధింపులు, ర్యాగింగ్, గుడ్, బ్యాడ్‌టచ్ వంటి అంశాలపై ఇంట్లోని మగ పిల్లలకు తెలియజేయాలని శిఖాగోయెల్ చెప్పారు.

# అక్కచెల్లెల్లందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**
రాష్ట్రంలోని మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు.

ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు రెండు వందల యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు పథకాలను ఇప్పటికే అమలు చేసిందని గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం తగినంత చేయూతను అందిస్తుందని తెలిపారు.

మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎక్కడ మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజాపాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# బీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోం

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**
బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ వ్యవహారంపై హాట్ హాట్ కామెంట్స్ చేశారు. విలీనం, పొత్తులు గంగలో కలవనీయండని అన్నారు. వాటితో ప్రజలకేం సంబంధం? అన్నారు. ఇదే అంశంపై ఇటీవల విపరీతమైన ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ అగ్ర నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్, కేటీఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందన్నారు. అవినీతి పార్టీ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు.

రుణమాఫీ చేయలేని కాంగ్రెస్ సర్కారు..

కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక రైతులు కాంగ్రెస్ దిష్టి బొమ్మలను కాల్చేస్తున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. రుణమాఫీ సహా ఆరు గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకే ఈ విలీన డ్రామాలను తెరమీదకు తీసుకువస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న డ్రామాలని సంజయ్ ఫైర్ అయ్యారు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. 64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 22 లక్షల మందికే మాఫీ చేస్తారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల్లో రూ. 40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి.. బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు కేటాయించి.. చివరకు రూ. 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తారా? అన్నారు.

# పబ్‌లు, స్పా సెంటర్లపై పోలీస్ అటాక్

స్పా సెంటర్లలోహైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచార దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈక్రమంలో చందానగర్‌లో పలు స్పా కేంద్రాలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి నలుగురు మహిళలు, ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు కేపీహెచ్‌బీలోని సెలూన్ షాప్‌పై పోలీసులు దాడులు చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు బట్టబయలలైంది. దీంతో ముగ్గురు యువతులు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్పా సెంటర్లలో వ్యభిచారం కోసం ప్రత్యేక గదుల్ని ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణకు ఐదు రోజులపాటు వర్ష సూచన..

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**
రానున్న అయిదు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర ఇంటీరియర్ కర్ణాటకను ఆనుకొని తెలంగాణ మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది.

ఉపరితల ఆవర్తనంపై నుంచి ద్రోణి ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణను ఆనుకొని ఉన్న ఆగ్నేయ ఆరేబియా సముద్రం మీదుగా కేరళగుండా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్లు విస్తరించి ఉందని వివరించింది.

దీని ప్రభావంతో సోమవారం ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం పేర్కొంది.

# సుప్రీంకోర్టులో వాదనల కోసమే

## అభిషేక్ మను సింఘ్వీకి రాజ్యసభ సీటు

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిజం చెపుతాం ):**
రాష్ట్ర విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై చట్టసభలతోపాటు సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించేందుకే రాజ్యాంగ, న్యాయ కోవిదుడు అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ.. అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలన్న ప్రతిపాదనను వెంటనే ఆమోదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టం అమలులో రాజ్యాంగ, న్యాయపరమైన అనేక చికులు, అవాంతరాలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. వీటిపై చట్టసభలు, న్యాయస్థానాల్లో అభిషేక్ మను సింఘ్వీ గట్టిగా వాదిస్తారని చెప్పారు. మాజీ ఎంపీ కేకే పెద్దమనసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారని సీఎం రేవంత్ కొనియాడారు. సింఘ్వీ సోమవారం నామినేషన్ వేస్తారని చెప్పారు. రైతు కృతజ్ఞత సభ, సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిషరణపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి తేదీలు వెల్లడిస్తామన్నారు.



# గొల్లగూడెం గ్రామంలో డ్రైనేజీలపై నిర్మాణాలు!

## -వీధి కాలువల్లో మురుగునీరు పేరుకు పోయి.. పారిశుద్ధ్యం అధ్వానం





**ఏలూరు ఆగస్టు 18 (నిజం పత్రిక ప్రతినిధి):** గోపాలపురం నియోజకవర్గం, ద్వారకాతిరుమల మండలం గొల్లగూడెం గ్రామంలో నిర్వహణ సక్రమంగా లేక డ్రైనేజీలు అద్వానంగా తయారయ్యాయి. గ్రామ సచివాలయం పరిధిలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీలలో పారిశుధ్యం నిర్వహణ లేక కాలువల్లో సిల్ట్ పేరుకుపోయి దుర్వాసనతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలలో మురుగు తొలగించి, రసాయనాలు వెదజల్లడం వంటి కార్యక్రమాలు సచివాలయం సిబ్బంది నిర్వహించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు చెబుతున్నారు. పాలకులు మారుతున్నా ఏళ్లుగా సైడు కాలువలు, సరైన రోడ్లు లేక అవస్థలు పడుతున్నారు. ప్రధాన కాలనీలో మురుగునీటి వ్యవస్థ అద్వానంగా మారడంతో దోమల వృద్ధి చెంది ప్రజలు నానాపాటు పడుతున్నారు. మురుగునీటి పారుదలకు కాలువలు లేక స్థానికులను సమస్య వేధిస్తోంది. కాలువలు కుడికలతో నిండిపోయి ములుగు కదలకుండా నిల్వ ఉంటుందని నివాసితులు చెబుతున్నారు. సచివాలయం ఎదురుగా ఉన్న వీధిలో డ్రైన్ ను ఆక్రమించి నిర్మాణాలు జరుగుతున్న సచివాలయం సిబ్బంది చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు అని, వీటివలన కాలువల్లో మురుగు తొలగించడానికి పారిశుధ్య సిబ్బందికి ఇబ్బందికరంగా మారుతున్నాయని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. ములుగు తొలగించకపోవడంతో దోమలు వృద్ధి చెంది రాత్రి సమయంలోనే కాకుండా పగటిపూట కూడా వాటి బాధ తప్పడం లేదు. గ్రామ పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని సకాలంలో పరిష్కరించాల్సిన అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. సాధారణ ప్రజలు అడిగిన పట్టించుకోకపోవడంతో వర్షాలకు తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, సంక్షేమ పథకాల సమాచారం కోసం సచివాలయానికి రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సిబ్బంది పనితీరులో మార్పు కనిపించడం లేదని వాపోతున్నారు.

# శిథిలావస్థకు చేరి... ప్రమాదకరంగా మారిన పంగిడిగూడెం ఓ హెచ్ ఆర్

## -గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రజల అవస్థలు






ఏలూరు ఆగస్టు 18 (నిజం పత్రిక ప్రతినిధి): గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంగిడిగూడెంలో 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ గత రెండేళ్లుగా శిథిలవస్థకు చేరి ట్యాంకు పై భాగంలో పగుళ్ళు ఇచ్చి, చుట్టూ నాచు పట్టి ట్యాంక్ నుండి తాగునీరు వృధాగా పోతోంది. గ్రామంలో ఉన్న మరో రెండు ట్యాంకులు నిర్వహణ కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. గ్రామంలోని చేతిపంపుల ద్వారా వినియోగంలో ఉన్న భూగర్భ జలాలు వాళ్ళ చోట్ల తాగునీటి ప్రమాణాలు మేరకు లేకపోవడంతో, గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇంటింటికి రక్షిత మంచినీటి పథకంలో భాగంగా ఈ గ్రామం కూడా ఎంపికైంది. ఈ క్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు (ఆర్. డబ్ల్యు. ఎస్) రు. కోటి వ్యయంతో 1200 పైసలుకు నివాస గృహాలకు రక్షిత మంచినీటి నిల్వచేసే రెండు ట్యాంకులను నిర్మించారు. వీటికి నీటి పంపింగ్ సదుపాయంతో సిద్ధం చేశారు యావత్ వ్యవస్థను 2021 వ సంవత్సరంలో గ్రామపంచాయతీకి అప్పగించారు. అప్పటినుండి ట్యాంకుల నిర్వహణ నీరు గారిది. కనీసం తాగునీటిలో ఫ్లోరిన్, బ్లీచింగ్ వంటి రసాయనాలు కలపడం, వారానికి ఒకసారి శుభ్రపరచాల్సి ఉన్నప్పటికీ, ట్యాంక్ బోర్డుపై శుద్ధి చేసినట్లు కాస్తున్నారని, శుద్ధి చేయకుండా కుళాయిల ద్వారా సరఫరా చేసే తాగునీరు మురికిగాను, నాచు, వ్యర్థాలు లతో కూడిన నలకలు కలిగి మీరు సరఫరా జరుగుతున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని, కలుషిత నీరు సరఫరా కావడంతో తాగునీటి కోసం ప్రైవేటు ప్లాంట్ల వద్ద కొనుగోలు చేయాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు కల్పించుకొని శుద్ధ జలాన్ని సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న షటిల్ షఫీ







**నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్ట్ ఆగస్టు 18**

అనంతపురం అర్బన్ లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జామియా మజీద్ నురాని ఖబరస్తాన్ లో పనిచేస్తున్న కేర్ టేకర్ బాబావలి ఉంటున్న ఇంటి వద్ద భారీ వర్షం కారణం గా పాత కొట్టం పడిపోవడంతో జామియా మసీద్ ముతవల్లి %ఖ.వీ%. షఫీయుల్ల మరియు %ఖ.వీ%. షకీల్ షఫీ తెలియచేయటం తో తక్షణమే వారు స్పందించి షకీల్ షఫీ పడిపోయిన షెడ్ ను వేయించడంతో పాటు నూరని మస్జిద్ మైక్ ను మర్చి కొత్త మైక్ ను అమర్చటం జరిగింది, జామియా మస్జిద్ సభ్యులు మరియు ముఖతది లు రాష్ట్ర ముతవల్ల అసోసియేషన్ అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదములు తెలుపటం జరిగింది.

## అనంత లో 196 హెక్టార్ల లో పంట నష్టం

**నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్ట్ ఆగస్టు 18**

అనంతపురం జిల్లా లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దాదాపుగా 196 హెక్టార్లలో పంట నష్టం జరిగి ఉంటుందని అంచనాలు వచ్చినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ప్రాథమిక నివేదిక ప్రకారం మొక్కజొన్న - 89 (హెక్టార్లలో ), కంది వేరుశనగ 22, ఉద్దులు -15, పత్తి- 14, వరి -12, సోయాబీన్ - 8,4 హెక్టార్లలో పంట నష్టం జరిగిందన్నారు. ఫలితంగా సుమారు 53 లక్షలు నష్టం అంచనా వేశామన్నారు



## అనంత లో 21న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్



**నిజం చొప్పు అనంతపురం టౌన్ రిపోర్ట్ ఆగస్టు 18**

అనంతపురం జిల్లా లో ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం. ఈ నెల 21 న ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వి . వినోద్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు జరిగింది తదుపరి.

జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానించారు. మాన్యువల్ స్కావెంజర్ల జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులను అనంతపురం జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ కోరారు. సర్వే కమిటీ ఏర్పాటు కి నలుగురు సభ్యులు ఉంటారని తెలిపారు. ఆసక్తి కలవారు తమ పూర్తి వివరాలతో, ఈ నెల 21వ తారీకు లోగా అనంతపురంలోని దామోదర్ సంజీవయ్య భవనంలో ఉన్న జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ, సాధికార కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని కోరారు

## సేవా కార్యక్రమాల లో ఎమ్మెల్యే సతీమణి అనూష



**పార్వతీపురం ఆగష్టు 18, (నిజం చెపుతాం ప్రతినిధి) :**

పార్వతీపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సతీమణి అనూష ఒక సాధారణ గృహిణి గా ఉంటూ కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకుంటూ మరోవైపు తన భర్త ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల ముందుకు రావడం అందర్నీ ఆశ్చర్యని గురిచేస్తోంది. గత కొన్ని రోజులుగా పార్వతీపురం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని తన భర్త ఎమ్మెల్యే విజయ్ చంద్ర కు తెలియజేస్తున్నారు. అలాగే తన వంతు సహకారంగా పేద ప్రజలకు దుప్పట్లు, చీరలు, ప్లేట్లు, గ్లాసులు, పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు వంటివి పంపిణీ చేస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్నారు. ఒకవైపు ఎమ్మెల్యే విజయ్ చంద్ర, మరోవైపు ఆయన సతీమణి అనూష అనునిత్యం ప్రజల మధ్య ఉండడంతో ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# వైద్యురాలిపై అత్యాచార ఘటనలో నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

### ఈ దారుణమైన ఘటన ను తీవ్రంగా ఖండిస్తున్నాం
### నైతిక విలువలు సబ్జెక్ట్ గా అమలు చేయాలి
### ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం



**పార్వతీపురం ఆగష్టు 18,(నిజం చెపుతాం ప్రతినిధి) :** కోల్ కతాలోని ఆర్జీ కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయటం చాలా హేయమైన చర్య అని, ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని ఎంఈవో 1 అసోసియేషన్ ఏపి రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

సమాజంలో వైద్య వృత్తి ని ఎంతో పవిత్రంగా భావిస్తారనీ, ప్రజలకు సేవ చేసి ప్రాణాలను కాపాడే మహిళా వైద్యురాలిని అతి కిరాతకంగా అత్యాచారం చేసి, హత్య చేయటం చాలా హేయమైన చర్యగా అభివర్ణించారు.


ఈ సంఘటన ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయాల్సిన అవశ్యకత ఉన్నదని, నైతిక విలువలు బోధనా శాస్త్రంగా ప్రవేశ పెట్టడం, ప్రాథమిక స్థాయి నుండి నైతిక విలువలను బోధించడం, మహిళలను గౌరవించే విధానం నేర్పించడం తదితర అంశాలను పాఠ్యాంశాల్లో తప్పని సరిగా చెయ్యాలని సామల సింహాచలం ప్రభుత్వానికి సూచించారు. అదే విధంగా ఇటువంటి ఆలోచన చేయాలంటేనే భయపడేలా నిందితులకు అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## లింగపాలెం మండలం తహసిల్దార్ గా నజీముల్లా



**ఏలూరు ఆగస్టు 18 (నిజం పత్రిక ప్రతినిధి) :** చింతలపూడి నియోజకవవర్గం లింగపాలెం మండలం తహసిల్దార్ గా ఎండి నజీముల్లా ఈనెల 15వ తేదీన బాధ్యతలు చేపట్టారు. ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ వ్యవహారాల విభాగంలో పనిచేసిన ఆయన కొంతకాలం చతిస్గడ్ సరిహద్దుల్లోని చింతూరులో వరద గ్రామాల్లో సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన నిజం పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ లింగపాలెం మండలంలో త్వరలో జరగనున్న రెవెన్యూ సదస్సులు భూవంచితులకు భరోసాగా నిలుస్తాయి అన్నారు. లింగపాలెం మండలంలో భూ బాధితుల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఫ్రీ హెూల్డ్ భూములపై కూడా ప్రభుత్వానికి ఎన్నో అనుమానాలు తలచుతున్న దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల రైతులకు, గ్రామాల వారి అవగాహన కల్పిస్తానన్నారు. సదస్సుపై అవగాహనకు గ్రామాల్లో ముందస్తుగా ముమ్మడి ప్రచారం చేపట్టి, పెద్ద గ్రామాలైతే రెండు రోజులు పాటు నిర్వహణ కు కసహాలు చేస్తామన్నారు మండలంలో నిర్వహించే గ్రామాల్లో సదస్సులో వచ్చిన ఫిర్యాదులను ఆన్ లైన్ లో నమోదు చేయడం, నిర్ణీత గడువులో పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు మండలంలోని అన్ని గ్రామాల వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, అడంగల్, ఇతరత్రా రికార్డులతో ఈ సదస్సుకు హాజరవ్వాలని వీఆర్వోలను ఆదేశిస్తామన్నారు. ప్రతి అర్జి దారుకు రసీదు జారీ చేసిన అనంతరం విచారణ మొదలు పెడతా అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూముల సర్వే రాళ్లపై ఉన్న లోగోలు, పేర్లను తొలగించడం వంటి చర్యలు చేపడతామన్నారు ఈ సదస్సులో ఆర్ఐ మండల సర్వేయర్, అటవీ, దేవదాయశాఖ, వక్ఫ్ శాఖల అధికారులు పాల్గొంటారన్నారు.

## శివాని హై స్కూల్‌లో మిషన్ పరివర్తన్ అవగాహన కార్యక్రమం-సీఐ నాగార్జున



**మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 18 (నిజం చెపుతాం)**

మాదకద్రవ్యాల రహిత నల్లగొండ జిల్లాను లక్ష్యంగా చేసుకొని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు శివాని హై స్కూల్ నందు లిమిషన్ పరివర్తన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ నాగార్జున గారు విద్యార్థులకు మారకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా, సైబర్ నేరాలు, మహిళల భద్రత కోసం షీ టీం యొక్క ప్రాముఖ్యత మరియు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవల వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇది సత్ఫలితాలను అందించే కృషిగా, నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని సీఐ నాగార్జున తెలిపారు

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నివాసంలో ఘనంగా రాఖి పండుగ వేడుకలు

**రాఖీ పండుగ వేడుకలు నిర్వహించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, మరియు మహిళలు**



**చౌటుప్పల్,ఆగస్టు18 (నిజంచెపుతాం):**

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు నివాసంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు వివిధ రంగాలకు చెందిన మహిళల ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,గాంధీ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి,ట్రస్మా ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు గార్లకు మహిళా సోదరీమణులు రాఖీలు కట్టి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య,ప్రధాన కార్యదర్శి ఉజ్జిని మంజుల,బొబ్బిళ్ళ సంధ్య,పోలోజు శ్రీలత,ముటుకుల్లోజు నీరజ,మునుకుంట్ల పద్మ, సుర్వి మంజుల,యానాల రాధిక,బద్దం స్వప్న,పార్షి సంధ్య,విజయ,వెల్తూరి రజిత,రాజపేట శ్రీలత,వనం మమత,పోలోజు జయశ్రీ,ఝాన్సీ రాణి,పార్షి నికిత,పేరేపల్లి పుష్ప,గోశిక శ్రీవిద్య, చింతకింది శారద, ఉయ్యాల నవనీత,జూకంటి రేవతి, కీర్తన,పోలోజు జయమ్మ,వెన్ రెడ్డి సబిత,పోలోజు నీరజ,వినుకొండ సరిత,జూలకంటి సువర్ణ లక్ష్మి,నెక్కంటి అనూష,చిలకంటి సాయి మనోజ్ఞ తదితర మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# రెండు లక్షలకు పైన రుణాలున్న రైతులకు కూడా రుణమాఫీ నిధులు జమ చేయాలి



పెనుబల్లి : ఆగస్టు 18 (నిజం న్యూస్ ) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకం లో భాగంగా రెండు లక్షల పైన రుణాలున్న రైతులకు కూడా తక్షణం రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణ మాఫీ కార్యక్రమం మూడు విడతలు పూర్తయిందని,రెండు లక్షలకు పైబడి రుణాలున్న రైతులకు రుణమాఫీ కాకపోవడం తో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని తెలిపారు.పహాణి పై తీసుకున్న రైతులకు, పాస్ పుస్తకం లేకుండా ఋణం తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపు చేయాలని రైతులు కోరుతున్నారు ఎంతోకాలంగా రుణ విముక్తులు కావాలని ఎదురుచూస్తున్న రైతాంగానికి రెండు లక్షలు పైన అప్పు ఉన్న వారికి కూడా వారి ఖాతాల్లో ముందుగానే రెండు లక్షల రూపాయలు జమ చేసిన తర్వాత మిగిలిన అప్పును రైతులు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని,త ద్వారా రైతులకు తక్షణం న్యాయం చేయాలని కొమ్మినేని సుధాకర్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

# ఇందిరమ్మ రాజ్యానికి పాపన్న జీవితం ఆదర్శం




ఆగస్టు 18 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం
ఇందిరమ్మ రాజ్యానికి ఫాపన్న జీవితం ఆదర్శం గా చెప్పవచ్చు ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్కరాజ్యాన్ని అధిష్టించాలి, పాలించాలి బడుగులకు అవకాశాలు ఇవ్వాలని చేసి చూపించిన సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఇందిరమ్మ రాజ్యానికి ఆదర్శం పాపన్న పుట్టిన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రూ. 4,70 లక్షలు మంజూరు చేశాం అని తన సహచరులనే సైనికులుగా మార్చి వరంగల్ కోట,గోల్కొండ కోటను జయించారు పాపన్న జయంతి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం బలహీన వర్గాలకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది ప్రజా ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నాం విద్యా వ్యవస్థ ద్వారానే మార్పు సాధించవచ్చని రూ 5000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాంప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఉచితంగా ఆన్లైన్ కోచింగ్ ఇప్పించనున్నాం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తాం హక్కులు,కోర్టులు,చట్టాలు లేని సమయంలోనే సర్వాయి పాపన్న ఎన్నో విజయాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారు భారతదేశ మొత్తం పాలించిన బలమైన సైన్యం కలిగిన మొగల్ చక్రవర్తులను సామాన్యులను కూడగట్టి సర్దార్ పాపన్న ఓడించాడు సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నగారికి పాపన్న నిదర్శనం పాపన్న జీవిత చరిత్రను ప్రచారం చేయడానికి నిధుల కొరత లేదు బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రణాళికలు రూపొందిస్తే వాటిని ఆమోదిస్తాం నగరం నడిబొడ్డులో సర్వాయి పాపన్న విగ్రహం ఉండాలని పెద్దలు కోరుతున్నారుబీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ బాధ్యతను అప్పగిస్తున్నాం స్థలం గుర్తింపు,ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధంచేసి తీసుకువస్తే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

# బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు తెలంగాణ తొలి రాజు



## - ఇందిరమ్మ రాజ్యానికి పాపన్న జీవితం ఆదర్శం

ఆగస్టు 18(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెంతెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు ధొరల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు వారి జయంతి సందర్భంగా ఇందిరమ్మ రాజ్యానికి ఫాపన్న జీవితం ఆదర్శం గా చెప్పవచ్చు ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క రాజ్యాన్ని అధిష్టించాలి, పాలించాలి బడుగులకు అవకాశాలు ఇవ్వాలని చేసి చూపించిన సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ఇందిరమ్మ రాజ్యానికి ఆదర్శం పాపన్న పుట్టిన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రూ. 4,70 లక్షలు మంజూరు చేశాం అని తన సహచరులనే సైనికులుగా మార్చి వరంగల్ కోట,గోల్కొండ కోటను జయించారు పాపన్న జయంతి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం బలహీన వర్గాలకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది ప్రజా ప్రభుత్వంలో బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నాం విద్యా వ్యవస్థ ద్వారానే మార్పు సాధించవచ్చని రూ 5000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాంప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఉచితంగా ఆన్లైన్ కోచింగ్ ఇప్పించనున్నాం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తాం హక్కులు,కోర్టులు,చట్టాలు లేని సమయంలోనే సర్వాయి పాపన్న ఎన్నో విజయాలు సాధించి స్ఫూర్తిగా నిలిచారు భారతదేశ మొత్తం పాలించిన బలమైన సైన్యం కలిగిన మొగల్ చక్రవర్తులను సామాన్యులను కూడగట్టి సర్దార్ పాపన్న ఓడించాడు సంకల్పబలం ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నగారికి పాపన్న నిదర్శనం పాపన్న జీవిత చరిత్రను ప్రచారం చేయడానికి నిధుల కొరత లేదు బీసీ సంక్షేమశాఖ మంత్రి ప్రణాళికలు రూపొందిస్తే వాటిని ఆమోదిస్తాం నగరం నడిబొడ్డులో సర్వాయి పాపన్న విగ్రహం ఉండాలని పెద్దలు కోరుతున్నారుబీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ బాధ్యతను అప్పగిస్తున్నాం స్థలం గుర్తింపు,ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధంచేసి తీసుకువస్తే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

# భద్రాచలం పట్టణకాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నూతన కమిటీ సమావేశం




భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం భద్రాచలంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.పొదెం వీరయ్య ఆదేశాల అనుసారం వారి క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ సెల్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహీమూద్ ఖాన్ ఆధ్వర్యంలోపట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు యస్ కే ఆలీమ్,యం డి బాబాజీ కమిటీని ఏర్పాటు జరిగిందిఅధ్యక్షులు గాఎస్కే ఉస్మాన్ ను.ప్రధాన కార్యదర్శి గాఎస్.కె ఖాసిం పాషా నుఉపాధ్యక్షులు గాఎండి సయ్యద్అలీ నుసహాయ కార్యదర్శి గాఎస్.కె సైరుద్దీన్ నుఆర్గనైజర్స్ గా
ఎస్కే సాల్మన్. ఎస్ కే యాకుబ్ పాషాసభ్యులు గాహుస్సేన్. యాకూబ్ పాషా. అసిఫ్. అమీర్. ముకీబ్ లతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# మానవ మృగాలను బహిరంగ శిక్షించాలి

## - ఐద్వ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అత్యంత పాశ్వికంగా వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారుఈసందర్భంగా భద్రాచలం ఐద్వా పట్టణ కార్యదర్శి డిసీత లక్ష్మి,సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి లు మాట్లాడుతూ ఒక మహిళా ముఖ్యమంత్రి గా ఉన్న పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో వైద్య విద్యార్థినిని ఘోరంగా మెడలు విరిచి,కళల్లో ,నోట్లలో రక్తం వచ్చేలా నరరూప రాక్షసుల అత్యాచారం చేసి హత్య చేసిన కీచకులను బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సంజయ్.రాయ్.హత్యాచారంకు పాల్పడ్డ దుర్మార్గుడు కి నాలుగు పెళ్ళీలు జరగగా ముగ్గురు భార్యలు వాడి టార్చర్ తట్టుకోలేక పారిపోగా నాలుగో భార్య మృతి చెందిందని అన్నారు.అలాంటి దుర్మార్గుడిని స్వేచ్ఛగా సమాజంలో తిరగనించడం వలనే వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి ఒడిగట్టారని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన నిందితుడితో పాటు మిగితా కామందులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మహిళా చట్టాలను సక్రమంగా అమలు జరిపి మహిళలకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శివర్గసభ్యులుసక్కుబాయి ,జీవన జ్యోతి, ఫాతిమా ,వై పూర్ణిమ, వి పుణ్యవతి,జి నాగ లక్ష్మి,ఎం రమ,గౌతమి,కమిటీ సభ్యులు మున్నిస,ఎస్కేసమీమ,సలెహ,అహల్య భాను,సుధ ,ఎస్ కే చోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా జరగబోవు భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్



భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఈ నెల 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసిన భద్రాచలం నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భద్రాద్రిజిల్లాఅధ్యక్షులుమాట్లాడుతూ 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కు రవాణా వ్యాపార విద్య సంస్థలు ప్రజలు స్వచ్ఛందంగా ఈ యొక్క బంద్ కు సహకరించాలి అని మాల మేధావులు మాల ఉద్యోగులు మాల విద్యార్థులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ముంపు మండలాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు దేగల వంశీ మాట్లాడుతూ దళితులంతా ఏకమత్యంగా ఉండాలి అని అప్పుడే రాజ్యాధికారాన్ని సాధించవచ్చని ఈ వర్గీకరణ కుట్రపూరితంగా వుందని 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ ని విజయవంతం చేయాలి అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, పల్లంటి వెంకన్న , దేగల శివయ్య ,సతీష్, అల్లాడి సంతోష్, నక్క సందీప్, వలపర్ల విక్రమ్, కొత్త ప్రవీణ్, పెరమల్ల సురేష్,రవి, నాని, బన్నీ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల విజయ డైరీని ఎస్ఓటి పోలీసులు తనిఖీ చేసింది వాస్తవమే

## - ఎస్ఓటి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్..



మాడ్గుల ఆగస్టు 18( నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలో ఉన్న విజయ పాల డైరీ ( చిల్లింగ్ సెంటర్)ను ఈనెల 16న ఎస్ఓటి పోలీసులు తనిఖీ చేసిన మాట వాస్తవమే అని ఎస్ఓటి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఓటి సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసును శనివారం నిజం న్యూస్ వివరణ కోరగా మాడ్గుల మండల కేంద్రంలో ఉన్న విజయ పాల డైరీ (చిల్లింగ్ సెంటర్)ను తనిఖీ చేసిన మాట వాస్తవమే కానీ తనిఖీ చేసిన సమయంలో ఎలాంటి కల్తీ పాలు తయారు చేయడానికి ఉపయోగించిన రసాయనాలు ఏమి లభించలేదని సిఐ సమాధానమిస్తూ విజయ డైరీ సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్నట్టు తెలియక మా సిబ్బంది పొరపాటున తనిఖీలు నిర్వహించారని తెలిపారు.ప్రభుత్వానికి అనుబంధ వ్యాపార సంస్థలపై ఎస్ఓటి పోలీసులు దాడులు నిర్వహించకూడదని ఏమైనా నిబంధనలు ఉన్నాయా?అని మండల ప్రజలు పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రచార కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి



మాడ్గుల ఆగస్టు 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి కుమారుడి వివాహము శంషాబాద్ లోని జెడి గార్డెన్ లో ఆదివారం జరగగా టీపీసీసీ ప్రచార కార్యదర్శి మాడ్గుల మాజీ ఎంపీపీ సూదిని రామిరెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డిలు వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో మాడ్గుల మండల మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,తాజా మాజీ ఎంపీటీసీ ఎమిరెడ్డి జైపాల్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదవ రెడ్డి,మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డి, వరికుప్పల వెంకటరమణ,ఎం కృష్ణయ్య గౌడ్,ఎమ్మె బీరయ్య, ముద్దం రాములు,ఎమ్మె శ్రీనివాస్,ఎమ్మె వెంకటయ్య, గండికోట నరసింహ,పూసల రమేష్,రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు జింకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



మాడ్గుల ఆగస్టు 18(నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల మండల కేంద్రంలో తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సావ కమిటీ అధ్యక్షుడు పాండు గౌడ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేదప్రజలను సంఘటితం చేసి, రాజకీయ-సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తిగా సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ ఆయనతోపాటు మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘం నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి దేవాలయ వృత్తిపని వారి సంఘం వారు...



గండిపేట్, ఆగస్టు 18 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి దేవాలయ వృత్తి పని వారి సంఘం అధ్యక్షుడు తంగడపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌసర్ మొహీనుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి దేవాలయ వృత్తి పని వారి సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తంగడపల్లి శివశంకర్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని శివశంకర్ తెలిపారు. ఆర్. నర్సింగ్ రావు, పటేల్ శంకర్, నాగేశ్వర్ (నాగన్న) అశోక్, శ్రావణ్, శీను, నవీన్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ

## - ఐటీడీఏ పీవో బి రాహుల్



భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖీ పండుగని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ అన్నా, చెల్లెలు, విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు. నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష ,ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# మహిళా రక్షణకు నూతన చట్టాలు తీసుకురావాలి

## - దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి



భద్రాచలం ఆగస్టు 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దేశంలో మహిళలపై రోజురోజుకీ పెరిగిపోతున్న అగత్యాలను అరికట్టేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చి మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేయారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యంత వాశ్వికంగా అత్యాచారం చేసి హత్య చేయటం దుర్మార్గమైన చర్యని అన్నారు. వైద్య విద్యార్థి నీపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను బహిరంగంగా శిక్షించాలని కోరారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల చిన్నారుల నుండి 60 సంవత్సరాల వృద్ధుల వరకు ప్రతిరోజు ఏదో ఒకచోట లైంగిక వేధింపులకు గురవుతున్నారని అన్నారు.మహిళలను రక్షించేందుకు పార్లమెంటులో నూతన చట్టాలను ప్రకటించి ఆడపడుచులను కాపాడుకోవాలని కోరారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షులు ఉపాధ్యక్షురాలు లా సూచనలతో వైద్య విద్యార్థిని మృతికి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి

నందిగామ 18, ఆగస్టు (నిజం చెపుతాం నితిన్) బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు,మొఘలాయిల దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి శతకోటి వందనాలునందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ సన్మానించిన శ్రీశైలం యాదవ్...



గండిపేట్, ఆగస్టు 18 (నిజం చెపుతాం): రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ను లంగర్ హౌస్ అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుడు ఆరెళ్ళ శ్రీశైలం యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కుల సంఘం సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలి

## - శివగంగ దేవాలయ మాజీ చైర్మన్ నిమ్మ గూడెం సుధీర్ గౌడ్.



మహేశ్వరం, ఆగస్టు 19 నిజం, న్యూస్ ప్రతినిధి:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని శివగంగ దేవాలయ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్ అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ని పురస్కరించుకొని మహేశ్వరం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇంద్రకంటి నరసింహ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన అన్నారు. జమీందారులు దొరల ఆరాచకత్వంపై అలుపెరుగని పోరాటం చేసి పీడిత వర్గాలకు ప్రతీతగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. ఆ రోజులలో బడుగు బలహీన వర్గాలకు ఒక పెద్ద దిక్కుగా ఉండి ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప పోరాటయోధుడని ఆయన తెలిపారు. పాపన్న గౌడ్ కట్టిన కట్టడాలు, బురుజులు వాటి గుర్తులను నేటి సమాజానికి తెలిసే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు. ఒక కల్లు గీత కార్మికునిగా వృత్తి వ్యాపారం చేస్తూ బహుజనుల ముద్దుబిడ్డగా పేరు గాంచినాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన సిసి రోడ్డ



చందుర్తి ఆగస్టు 18(నిజం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని 4వార్డులో గల సిసి రోడ్డ చిన్నపాటి వర్షానికే అధ్వానంగా మారుతుందని కాలిని నివాసులు అంటున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి గ్రామ లో మా వార్డులో సిసి రోడ్డును పట్టించుకునే నాధుడే లేడు గత సర్పంచి హయాంలో సర్పంచికి విన్నపం ఇవ్వగా సరేలే చూద్దాం అన్నట్టే పోయిందు కానీ ఇప్పుడు సర్పంచి పదవి కాలం అయిపోవడంతో గ్రామ సెక్రెటరీ కోరగా ఇప్పుడు మా దగ్గర ఎటువంటి నిధులు లేవు దాన్ని మేము ఏం చేయలేము అని సమాధానం చెప్తున్నాడు. దీనిపై చర్య తీసుకోవాలని కాలనీ నివాసులు గత ఐదు సంవత్సరాల నుండి కోరుతున్నారు ఇప్పటికైనా ఈ రోడ్డు సమస్యను నెరవేర్చుకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని కాలనీ నివాసులు అంటున్నారు. అక్కడనే ఉపయోగం లేని విద్యుత్ స్తంభం ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురైతున్నారు. దీనిపై చర్య తీసుకోవాలని గత రెండు సమాచారాల నుండి విద్యుత్ స్తంభానికి ఎటువంటి విద్యుత్ సాకారం లేదు వర్షం పడితే అటుదిక్కు వెళ్లాలంటే చాలా భయంగా ఉందని కాలనీ నివాసులు గత రెండు సంవత్సరాల నుండి కాలనీవాసులు తెలుపుతున్నారు. దీనిపై శిసాధికారులు చర్య తీసుకొని విద్యుత్ స్తంభాన్ని తీసివేయాలని కాలనీ నివాసులు కోరుతున్నారు.

## సారంపల్లిలో ఘనంగా పాపన్న జయంతి వేడుకలు



తంగళ్లపల్లి, ఆగస్ట్18, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గ్రామంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన గౌడ సంఘం నేతలు. అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడానికి చివరి శ్వాస వరకు పోరాడిన దీశాలి సర్దార్ పాపన్న గౌడ్ అని పేర్కొన్న నాయకులు, బహుజనుల ఆత్మగౌరవ రక్షణకు రాజ్యాధి కారమే సమాధానమని విశ్వసించి మెఘల్ దురాగతాలను ఎదురించి నిలిచిన తెలంగాణ విప్లవ తేజం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కోలా బాలమల్లు, కొయ్యడ రమేష్, గుగ్గిళ్ళ అంజయ్య, గుగ్గిళ్ళ భరత్ గౌడ్, గుగ్గిళ్ళ రాము, భూమయ్య, బాలరాం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




తంగళ్లపల్లి, ఆగస్టు18, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో లబ్ధిధారు బండి లక్ష్మి కి 32500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన నాయకులు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, గ్రామ అధ్యక్షుడు ఆసాని మహిపాల్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, బుస లింగం తదితరులు పాల్గొన్నారు

## శ్రావణ మాసం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో ప్రత్యేక పూజలు



చందుర్తి ఆగస్ట్ 18(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బాశెట్టి భాస్కర్ అధ్యక్షతనా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శ్రావణ మాసంలో అభిషేకాది అర్చనలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిలుముల గోపాల స్వామి, ఆవిరనేని సతీష్ రావు, భాశెట్టి మొగిలియ్య, మెడిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి పాడి దామోదర్ రెడ్డి



పినపాక రిపోర్టర్ ఉమా ఆగష్టు 18(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం టి కొత్తగూడెం గ్రామం లో సంతాప సభ ప్రజల మనిషి పాడి దామోదర్ రెడ్డి అని ఆయన మృతి తీరని లోటు అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు ఆదివారం జిల్లా సరిహద్దు గ్రామం టి కొత్తగూడెంలో జరిగిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాడి దామోదర్ రెడ్డి సంతాప సభలో సాంబశివరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ

చందుర్తి ఆగస్టు 18(నిజం న్యూస్): చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు..పేద ప్రజల కోసం వీరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న.. ఆయన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోదాం.. ఒక బీసీ బిడ్డగా తనకంటూ ఒక ప్రత్యేక సైన్యం తయారు చేసుకొని పీడిత తడిత ప్రజలకు అండగా ఉన్నారు.. ఆనాడు రాజ్యాధికారం కోసం వారి పోరాటాన్ని బడుగులను ఐక్యం చేసుకొని ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట జయించిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం.. బావి తరాలకు వారి గురించి చెప్పే అవసరం మనకు ఉంది.. అలాంటి ఒక బీసీ బిడ్డను ఆదర్శంగా తీసుకొని నాలాంటి బీసీ బిడ్డలు అందరూ బలహీన వర్గాల పక్షాన నిలబడి పేద ప్రజలకు సేవ చేస్తున్నారు.. ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం పరమావధిగా పనిచేస్తున్న.. పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడుతా... త్వరలోనే గ్రామంలో ఎల్లమ్మ గుడి ఆవరణలో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం.. నాకు ఎనగల్ తో అవినాభావ సంబంధం ఉంది.. ఏ ఇబ్బంది ఉన్నా మీకు తోడుగా ఉంటా.. సంకల్ప బలం ఉంటే ఎంత పెద్ద పని ఆయన చేయడానికి వీలుంటుంది. ప్రజా ప్రభుత్వంలో రైతులందరికీ రుణమాఫీ చేసాం... ఏక కాలంలో



రైతులుకు రుణమాఫీ చేసాం.. కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు.. రైతులకు అండగా ఉంటాం.. అర్హులందరికీ రైతు రుణమాఫీ చేస్తాం. ఇప్పటికే ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నాం... ఆడ తల్లలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం



కల్పించాం.. 200 యూనిటఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు వంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం.. 500 కే సిలిండర్ ఇస్తున్నాం, ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇస్తం.. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.. మన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం..

# మండల కేంద్రంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

తంగళ్లపల్లి, ఆగస్టు18, (నిజం చెపుతాం) బహుజన వీర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి మహోత్సవాలు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరుపుకోవడం జరిగింది. ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పప్రవీణ్ టోనీ పాల్గొని మాట్లాడుతూ, దొరల దోపిడీని, జమీందారుల జాగీర్ను, పెత్తందారుల పెత్తనాన్ని, ఆధిపత్య వర్గాల ఆగడాలను భరించలేక అడ్డమైన పన్నులను అడ్డూ అదుపూ లేకుండా వేసి అన్యాయంగా ప్రజల కష్టార్జితాన్ని దోచుకునే తుష్కర సైన్యాన్ని ఎదిరించి, బహుజనులు కేవలం కులవృత్తులే కాదు కత్తి పట్టి కదనరంగంలో కవాతు చేస్తూ శత్రువుల గుండెలను చీల్చగలరని నిరూపించారని, బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న తాను కత్తి పట్టిన మరుక్షణం నుండి తన స్నేహితులు చాకలి సర్వన్న, మంగలి మసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు, దూదేకుల పేరు, కొత్వాల్ మీరు ల సహాయంతో వేల సంఖ్యలో బహుజన సైన్యాన్ని




ఏర్పాటు చేసి ప్రజల కష్టాన్ని అక్రమంగా దోచుకుని నిర్మించుకున్న దొరల గడీలను కొల్లగొట్టి అక్కడి సంపదనంతా ప్రజలకు పంచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, అలా ప్రజల అండ దండలతో తన సొంత ఊరు ఖిలాసపూర్ లో, సర్వాయిపేట లో, భువనగిరి లో, తాటికొండలో కోటలను నిర్మించి చివరికి మొఘల్ రాజులను ఎదిరించి గోల్కొండా కోటలో బహుజన జెండా ఎగురవేసి స్వేచ్ఛ సమానత్వపు బహుజన రాజ్యాన్ని స్థాపించిన తెలుగు బిడ్డ " మహా రాజు " సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఆయన జన్మదినం సందర్భంగా గుర్తు చేసుకుంటూ,జోహార్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ కులాల సంఘాల అధ్యక్షులు,తెలంగాణ కల్లుగీత వృత్తి దారుల సంఘం తంగళ్లపల్లి మండలం అధ్యక్షుడు గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, కందుకూరి రామ గౌడ్, నేరెళ్ల నరసింహ గౌడ్, కొత్త రవీందర్ గౌడ్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, బండి దేవదాస్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, బండి సత్తయ్య గౌడ్, మద్దికుంట వెంకట్, సుద్దాల కర్ణాకర్ గౌడ్, సుద్దాల కొండయ్య గౌడ్, గౌడ సంఘ నాయకులు తధితరులు పల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

ఇల్లంతకుంట, ఆగస్టు18, (నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో ఈ నెల 25న, భారత రాజ్యాంగ నిర్మాత, డా" బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ ని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వేములవాడలో మర్యాద పూర్వకంగ కలిసి శాలువాతో సత్కరించి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సావనపెల్లి రాకేష్, మాజీ సర్పంచ్ బిగుల్ల వనిత, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు బిగుల్ల కృష్ణ, మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సావనపెల్లి పర్శరాములు, కోశాధికారి, మాంకాళి



మల్లికార్జున్, సీనియర్ నాయకులు, బిగుల్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.,

## డాక్టర్ మౌమిత పై అత్యాచారానికి పాల్పడిన కిరాతకులను ఉరి తీయాలి

**- ఎబివిపి నాయకులు:**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు18, (నిజం చెపుతాం) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఏబీవీపీ రాజన్న సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయం వద్ద మృగాల చేతిలో అత్యాచారానికి గురై, ప్రాణాలు కోల్పోయిన కోల్ కతా ఆర్జి కర్ మెడికల్ కళాశాల, హాస్పిటల్ పీజీ విద్యార్థిని డాక్టర్ మౌమితకి నివాళులు అర్పించడం జరిగింది. అతి కిరాతకంగా, పాశవికంగా హింసించి అత్యాచారానికి పాల్పడిన దుండగులను ఉరితీయాలని మహిళలపైన జరుగుతున్న దాడులపైన కఠిన చర్యలు తీసుకోవాలి అలాగే వారి రక్షణ కోసం ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, టౌన్



సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్, మౌనిక, నవీన, వాని, శిరీష, వినయ్, తిరుపతి, శ్రీకాంత్, వినోద్, శ్రీను, రఘు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీ.వీ నరసింహారావు కుమారుడు పీ.వి ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు

### - ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన టి. వై. జె. ఎఫ్ సభ్యులు

సంగారెడ్డి ఆగస్టు 18 (నిజం చెపుతాం)పీ.వీ నరసింహారావు కుమారుడు పీ.వి ప్రభాకర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు, డాక్టర్ తణుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు టీ. వై. జె. ఎఫ్ తెలంగాణ, యూత్, జర్నలస్ట్, ఫెడరేషన్ సభ్యులు పటాన్ చెరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఉదయం స్థానిక దేవాలయంలో టీ వై జె ఎఫ్ పటాన్చెరు మండల అధ్యక్షుడు పట్లోళ్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పీ.వీ ప్రభాకర్ రావు పేర అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ. వై. జె. ఎఫ్ పటాన్ చెరు మండల అధ్యక్షుడు పట్లోళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ టీ. వై. జె. ఎఫ్ కుటుంబంలో నేను ఉండడం చాలా అదృష్టమని భావిస్తున్నానన్నారు.. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పటాన్ చెరు నియోజకవర్గ టి వై జె ఎఫ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. అనంతరం లక్డారం



గ్రామ కాంగ్రెస్ నాయకుడు తుంకి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ టీ. వై. జె. ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఓ గొప్ప అవకాశంగా భావిస్తున్నా అని అన్నారు. ఎంతో మందికి స్ఫూర్తిని కలిగించే పీ.వీ నరసింహారావు కుమారుడు పీ.వి ప్రభాకర్ రావు టీ. వై. జె. ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ గా ఉండడం ఆ యూనియన్ జర్నలిస్ట్ ల అందరి అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి. వై. జె. ఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మడపతి రాజశేఖర్, యూనియన్ సభ్యులు అనిల్, మల్లికార్జున్ తో పాటు రాజు గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం లో రుణమాఫీ కానీ ప్రతి రైతుకు రుణమాఫీ చేపిస్తా

**- మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 18 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సూచనలు పాటించి రుణమాఫీ రాని రైతుల కోసం కొత్తగా కొన్ని నియమాలతోటి ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునే అవకాశం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అలాగే రైతులకు అండగా ఉండే ఏదైనా పార్టీ ఉందంటే అది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అని మ్యానుపెస్టు లో తెలియజేసిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల రుణమాఫీని చేసి రైతులను రుణ బాధ నుంచి విముక్తి చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం పంట రుణాల మాఫీ పథకం 2024 కోసం మార్గదర్శకాలను జారీ చేసిందనీ అన్నారు. అప్పటి నుండి 18 జూలై 2024న మరియు 30 జూలై 2024న రెండు రౌండ్ల పంట రుణాల మాఫీ జరిగిందనీ తెలిపారు. బాకీ ఉన్న కుటుంబాలకు పంట రుణాల మాఫీ యొక్క మూడవ దశ రుణం రూ 2 లక్షలు 15 ఆగస్టు 2024న షెడ్యూల్ చేయబడిందనీ ఆయన పేర్కొన్నారు.ఈ సర్క్యులర్ ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కారానికి సంబంధించిన మార్గదర్శకాలు ఉన్నాయని అన్నారు. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు, పిఎసిఎస్ లకు మండల వ్యవసాయ అధికారి బాధ్యత వహిస్తారనీ అన్నారు. ఫిర్యాదుల యొక్క అన్ని సందర్భాల్లో ఎం ఏ ఓ తప్పనిసరిగా సి ఎల్ డబ్ల్యూ పోర్టల్ (%షుషు.ఎశ్రీఫ్.వశ్రీఖఅస్త్రుఉు.ప్రశీజ.ఱఅ%)లో రైతు సమాచార పత్రాన్ని యాక్సెస్ చేయాలనీ ఆయన సూచించారు. ఆధార్ తప్పుగా ఉన్న సందర్భాల్లో ఎం ఏ ఓ తప్పనిసరిగా రైతు నుండి ఆధార్ కార్డు కాపీని పొందాలనీ అన్నారు. పోర్టల్‌లో సరైన ఆధార్‌ను కీ చేసి కాపీని అప్‌లోడ్ చేయాలనీ, ఓటరు కార్డు, వాహన లైసెన్స్, రైతు రేషన్ కార్డు వంటి ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాన్ని సేకరించి అప్‌లోడ్ చేయాలనీ తెలిపారు. కుటుంబాలు ఇంకా నిర్ణయించబడని సందర్భాల్లో ఎంఏఓ తప్పనిసరిగా రైతు ఇంటిని సందర్శించి, రైతు వెల్లడించిన ఆధార్ కాపీలు మరియు కుటుంబ సభ్యుల సంఖ్యను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కుటుంబ వివరాలను ఎం ఏ ఓ ద్వారా తప్పనిసరిగా పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. రైతుకు రైతు పాస్‌బుక్ లేని సందర్భాల్లో రైతు నుండి పొందిన తర్వాత దానిని పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చనీ తెలిపారు.ఆధార్‌లో పేరు మరియు లోన్ ఖాతాలో పేరు మధ్య లోపాలు లేదా అసమతుల్యత ఉన్న సందర్భాల్లో రుణం తీసుకున్న వ్యక్తి యొక్క గుర్తింపును ఏర్పాటు చేయాలి మరియు రుణం తీసుకున్న వ్యక్తి యొక్క సరైన ఆధార్ నంబర్‌ను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనీ తెలిపారు. అసలు మరియు వడ్డీ మొత్తంలో సరిపోలని పక్షంలో, రైతు నుండి ఒక దరఖాస్తును తీసుకుని, వివరాలను క్లుప్తంగా పేర్కొంటూ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవచ్చు, నిర్ధారణ మరియు దిద్దుబాటు కోసం అదే సంబంధిత బ్యాంకుకు పంపబడుతుందనీ ఆయన వెల్లడించారు.పై కార్యకలాపాలు పోర్టల్‌లో నవీకరణను కలిగి ఉంటాయనీ,పోర్టల్ త్వరలో నవీకరించబడిన తర్వాత ప్రస్తుత ప్రాతినిధ్యాలు మరియు పత్రాలను సేకరించి అప్‌లోడ్ చేయవచ్చనీ అన్నారు. డి ఏ ఓ లు, ఏ డి ఏ లు, ఎంఏవోలు ఈ సర్క్యులర్‌లోని విషయాలను జాగ్రత్తగా గమనించవలసిందిగా ఆయన అభ్యర్థించారు. ఎంఏవోలు వారి సంబంధిత మండలాల్లో ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని సక్రమం గా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ప్రతి డి ఏ ఓ ప్రతి రోజూ సాయంత్రం 5 గంటలకు డి ఓ ఏకి చేరుకోవడానికి మండల వారీగా ఫిర్యాదుల సంఖ్యకు సంబంధించిన రోజువారీ నివేదికలను పంపాలని ఆయన సూచించారు. పైన తెలిపిన రైతు రుణమాఫీ మార్గదర్శకాల మీద మీకు ఎటువంటి సందేహాలున్న తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# రక్తపోటుతో మరణించిన కానిస్టేబుల్ శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**- పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



వనపర్తి బ్యూరో 18 ఆగస్టు (నిజం న్యూస్) : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ శనివారం రోజున రక్తపోటుతో మరణించిన కానిస్టేబుల్ %వీ%. శ్రీనివాసులు %గూ= రాజ చీశీ% 508 గారి కుటుంబానికి ఆదివారం వనపర్తి పట్టణం లో వడ్డే గేరీ నందు గల తన నివాసం నందు ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు, తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు.పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. కానిస్టేబుల్ సతీమణి శ్రీ లక్ష్మి ని కూతురు సాహితి లను ఎస్పీ ఓదారుస్తూ మరణించిన శ్రీనివాస్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేసినారు.పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ నాగభూషణం రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య మరియు జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నార.

# సమ సమాజ స్థాపనకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- ఎమ్మెల్యే మెగా రెడ్డి**



వనపర్తి బ్యూరో 18 ఆగస్టు (నిజం న్యూస్) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ యం. నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటిసి వామన్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, ప్రజా గా రాజారాం ప్రకాష్, కోళ్ల వెంకటేష్, గంధం నాగరాజు, సంఘ నాయకులు, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# వెల్జాల్ లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి వర్ధంతి



కల్వకుర్తి తలకొండపల్లి మండలం ఆగస్ట్ 18 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కీ.శే కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు ఎడ్మా కిష్ట రెడ్డి 4.వ. వర్ధంతి అభిమానులు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ముజ్జి బుర్ రహ్మాన్, మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, మాజి ఉపసర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఏ అజీజ్ నాయకులు సి వెంకట్ రెడ్డి, పి అశోక్ బాబు, టీ జగ్గయ్య, టి కృష్ణయ్య గౌడ్, ఏ రవీందర్ గౌడ్, వి రాజు, చింతకాయల లక్ష్మణ్, ఎండి నసిర్ ,టి శ్రీశైలం, కే రాజు, ఎల్ మల్లేష్, కే జంగయ్య, ఎం.ఏ. ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 18 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం):-**



కల్వకుర్తి పట్టణంలోని వై.ఆర్.ఆర్ కాంప్లెక్స్ లో కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు కీ.శే యడ్మ కిష్టారెడ్డి 4 వ వర్ధంతి సందర్భంగా, కల్వకుర్తి మున్సిపాలిటీ లో ఘనంగా నివాళులు అర్పించారు. కల్వకుర్తి ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి సర్పంచ్ నుండి అంచలంచలుగా ఎదుగుతూ కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఇండిపెండెంట్ క్యాండిడేట్ ని ఎమ్మెల్యే గా గెలిపించి మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి ని రాష్ట్ర అసెంబ్లీకి పంపించారని కల్వకుర్తి ప్రాంత ప్రజలకు అనేక అభివృద్ధి చేసి ప్రజల గుండెలో నిలిచారు అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కిష్టా రెడ్డి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షాహెద్, ముజ్జు , షకీల్, దారమోని గణేష్ , యూసఫ్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపయ్య గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో - ఉప్పల వెంకటేష్

**- బహుజన విప్లవ యోధుడు, బహుజన హక్కుల కోసం అలుపెరుగున పోరాటం చేసిన గొప్ప చక్రవర్తి సర్దార్ పాపన్న గౌడ్ - ఉప్పల వెంకటేష్**



కల్వకుర్తి వెల్దండ మండలం ఆగస్ట్ 18 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండలం పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ తో పాటు కల్వకుర్తి మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ తో పాటు కర్తాల్ జెడ్పిటిసి దశరథ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత తలకొండపల్లి, సరికొండ, కుప్పగండ్ల, కంటోనిపల్లి గ్రామలలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

# మహిళా శక్తి క్యాంటీన్లు వారంలోపు ఏర్పాటు చేయాలి

**- పనితీరు మెరుగు పర్చుకోక పోతే చర్యలు తప్పవు.**

**స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మాయాంక్ మిత్తల్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (నిజం న్యూస్) పనితీరు మెరుగు పర్చుకోకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాలపై డిపిఎంలు , ఏపిఎంలు, సీసీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023 - 24 బ్యాంకు లింకేజీ లక్ష్యం ఎంత ? ఇప్పటి వరకు చేరుకున్నది ఎంత అని ప్రశ్నించారు. జిల్లాలోని నలుగురు డీ.పి. ఎం లు ప్రతి గ్రామైక్య సంఘాన్ని పరిశీలించి ఆయా సంఘాలలో పొదుపు, అప్పుల వివరాలతో పాటు కార్యక్రమాల నివేదికను తయారు చేసి తనకు అందజేయాలని ఆదేశించారు. మక్తల్ మండలంలో మొత్తం ఎన్ని గ్రామైక్య సంఘాలు ఉన్నాయని, అందులో ఎంతమంది పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్, కోస్గి పరిధిలోని సీసీల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శాఖ పరంగా ముఖ్యంగా మద్దూర్ కోస్గి మండలాలలో చాలా తక్కువగా ఉండట%శీ%పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. నారాయణ పేట, మక్తల్, కోస్గి మున్సిపాలిటీల పరిధిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, డీపీఎంలు, సీసీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

# ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షుడు జట్ట కిషోర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18( నిజం న్యూస్ )ఆదివారం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సారి కూడా ఉత్సవాలు బ్రహ్మాండంగా జరిపే బాధ్యత వహించే విధంగా నూతన అధ్యక్షుని గా జెట్ట కిషోర్ ను నియమించారు, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ నిర్ణయం తీసుకోవటం జరిగింది, ఈ కార్యక్రమం లో ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు బోరంపేట రామరాజు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మేదిని రాజు, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు శామీర్పేట్ వినోద్ రెడ్డి, కమ్మ లక్ష్మణ్, రమాకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి, సుక్క కిరణ్, లింగంపల్లి అనిల్, అల్వాల నాగరాజు , గంధం సంపత్, అలెగ్జాండర్, నరేష్ నర్సింగోజు, అలె నరేందర్, పంగా మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, కడిగే శేఖర్, సాయి రాజ్ రెడ్డి, బాబు, అంజి రెడ్డి, జహంగీర్, లింగంపల్లి పాపి, సతీష్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కటికం రాజశేఖర్, గంగి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష భారత్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ, ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)రాఖీ పండగను పురస్కరించుకుని బిజెపి నాయకులు %a% ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను 18-08-2024 ఆదివారం ఉప్పల్ లోని శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు, ఈటల రాజేందర్,వక్తలుగా వనవాసి కళ్యాణాశ్రమం అ.బా.ప్ర శిక్షణ కమిటీ సభ్యులు, రాష్ట్ర సంఘటన కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్, ఎం. సూర్యనారాయణ మూర్తి ప్రముఖ కవి, ఆధ్యాత్మిక, సామాజిక విశ్లేషకులు డా. పి భాస్కర్ యోగి హజరయ్యారు. ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే మాట్లాడుతూ మన పండుగలను, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించుకోవడం మన కర్తవ్యంగా భావించాలి. రాఖీకి ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉంది. మహాభారతంలో శ్రీకృష్ణుడు ద్రౌపది మధ్య బంధం గురించి, ద్రౌపదిని కృష్ణుడు రక్షించాడనేది మనకు చరిత్ర తెలుపుతుంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న మన రాఖీ పండుగ వేడుకను సామూహికంగా నిర్వహించేందుకు ఎస్ జి ఫౌండేషన్ %a% సురక్ష భారత్ ఫౌండేషన్ ఎంతగానో శ్రమిస్తుంది.రక్షా బంధన్ కేవలం రక్తసంబంధీకులకే కాకుండా స్నేహితులు, బంధువులు పొరుగువారికి కడుతూ మనమంతా ఒక్కటే అనే సందేశాన్ని అందజేస్తుందని, ఇలాంటి వేడుకలను ఎస్ జి ఫౌండేషన్ %a% సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలోని కుటుంబ సమూహాలతో మన దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా నిర్వహించేందుకు మా వంతు పాత్రను నిర్వహించడం గర్వకారణంగా ఉంది. దేశ భక్తి, మన పండుగల చారిత్రాత్మక వారసత్వాన్ని, సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తలపెట్టామని ఎస్ జి ఫౌండేషన్ %a% సురక్ష భారత్ ఫౌండేషన్ నిర్వాహకులు గిరివర్ధన్ రెడ్డి, గడ్డం సాయి కిరణ్, సత్యనారాయణ,వెంకటరెడ్డి, డా. లోకేష్ వేముల, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, కటుకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన అధికారులకు ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, ( నిజం న్యూస్) రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటుచేశారు, ఏసిపి చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ వెళుతున్న అధికారులను శాలువాతో సన్మానం చేసి బహుమతులు ఇచ్చారు, ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ మనం ఎక్కడ పనిచేసిన మనం మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, సీనియర్ అధికారులు చెప్పిన విషయాలను గ్రహించాలని ఎన్నో అనుభవిస్తే గాని మనకు చెప్పాలని అన్నారు, తన సర్వీసు 30 సంవత్సరాలు పూర్తి అయిందని, ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాఅన్నారు, ఈ కార్యక్రమంలో బదిలీ అయిన అధికారులు ఒక్కొక్కరు వారి అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు, ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ ఉద్యోగం అంటేనే బదిలీలు ఉంటాయని ఎక్కడైతే మనం పని చేస్తామో అక్కడ మనల్ని గుర్తుపెట్టుకునేలా ఉండాలని అన్నారు, డి ఐ మన్మధకుమార్ మాట్లాడుతూ వెళ్తున్న అధికారులకు ఆత్మీయ వీడ్కోలు తెలుపుతూ ఈ స్టేషన్కు వచ్చిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు,

# పడకేసిన ప్రత్యేక పాలనా, పట్టించుకోని ప్రత్యేక అధికారులు



వెల్గటూర్ ఆగస్టు 18(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలం కిషనరావుపేట గ్రామంలో పలు కాలనిలలో పారిశుధ్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అసలే వర్షకాలం ఆపై దోమల భయం వీటికి తోడు గత పాలకులు చేసిన తప్పిదం వలన ఈ రోజు ఇండ్లలో ఉండే పరిస్థితి లేదు. స్థానికంగా ఉన్న కెనాల్ లోకి డ్రైనేజి వాటర్ కలవడం జరిగింది. కెనాల్ పై ఉన్న బ్రిడ్జి పైపులు పూర్తిగా మట్టి తో నిండి నీళ్లు బయటికి వెళ్లకుండా ఇండ్లలోకి మురుగు నీరు రావడం వలన ప్రజలు విష జ్వరాలపాలౌతున్నారు. కనుక దీనిపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# కేఎల్ ఐ మేజర్ -2 కాల్వకు గండి



నిజం న్యూస్ గోపాల్పేట పొలాలకు సాగునీరు అందించే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డి8 కాల్వకులి అనుసంధానంగా నిర్మించిన మేజర్-2 కాలువకు శనివారం తెల్లవారుజామున గండిపడింది. ఈ కాలువ ద్వారా గోపాల్పేట శివారులోని పొలాలకు నీరందుతుందిలి. ప్రధాన కాలువకు కొద్ది దూరంలోనే కాలువకు గండి పడింది. నిరంతా పొలాల వెంట ఎర్రకుంట చెరువులోకి వెళ్తుంది ఇదిలా ఉండగా కొందరు వ్యక్తులు ఎర్రకుంట చెరువులోకి నీటిని తరలించేందుకు కాలువ తవ్వి ఉంటారని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. తెగిన కాలవకు వెంటనే మరమ్మతులు చేస్తే నీరు రెడ్ల కుంట చెరువులోకి వెళతాయని, లేకుంటే పొలాల వెంట వృధా అవుతాయని రైతులు చెబుతున్నారు. కాలువ తెగిన విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని పేర్కొన్నారు.

# స్వచ్ఛందంగా గ్రామీణ వైద్య సేవకుల ఓపి సేవలు బంద్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (నిజం న్యూస్) జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సెంటర్ చౌక్ నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కలకత్తా ఆర్ జి మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిపై జరిగిన హత్యాచారానికి ఖండిస్తూ నిరసనగా ఓపి సేవలు స్వచ్ఛందంగా బంద్ చేశారు. గ్రామీణ వైద్య సేవకులు జరిగిన సంఘటన గురించి వైద్య విద్యార్థిని పై జరిగిన హత్యాచారం సంఘటనను ఖండిస్తూ జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆర్ఎంపీ పీఎంపీలు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్య సేవకుల సంఘం అధ్యక్షుడు నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి జమీర్ భాష, కోశాధికారి కాశీం గౌరవ అధ్యక్షుడు చింతలయ్య , నారాయణ శ్రావణ్, శ్రీనివాస్, రేణిగుంట్లకాశీం, జాజాపూర్ సత్య కుమార్ , గోటూరు మతిన్, మహిళా అధ్యక్షురాలు నాగమణి, సబిత, మీనా, మంజుల, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష బంధన్ "తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నాయకులు బేతి సుభాష్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)ఆదివారం ఉప్పల్ మినీ శిల్పారామం నందు జరిగిన సురక్షా బంధన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ని, దుశ్శాలువాతో మాజి ఉప్పల్ ఎం.ఎల్.ఎ. బేతి శుభాష్ రెడ్డి సత్కరించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నికూడా దుశ్శాలువాతో సత్కరించారు.,

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నీ కలిసిన ఆరోగ్య శ్రీ సిబ్బంది



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18 ( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గం లోని ఏఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాల్సిందిగా వారు కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం తో మాట్లాడి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది ఈశ్వరి భాయ్ ,హరి బాబు ,సుమన్ సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి,మత్తు పదార్థాల చెడు వ్యసనాల పై యువతకు అవగాహన సదస్సు

రామగుండం ఆగస్టు 18, నిజం న్యూస్.మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అందరు బాధ్యత తీసుకోవాలిమంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్.రామగుండం కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో.. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పనిచేయడం జరుగుతుంది అని అందరు బాధ్యతగా తీసుకోని గంజాయి మత్తు పదార్థాల రహిత జిల్లాగా అందరూ బాధ్యత తీసుకోవాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ చెన్నూరు రూరల్ కోటపల్లి పోలీస్ స్టేషన్ కోటపల్లి మండలం మోడల్ స్కూల్ లో గంజాయి,మాదక ద్రవ్యల పై అవగాహన ఉండాలని అవగాహనా, సూచనలు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం కు మంచిర్యాల డిసిపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, ముఖ్య అతిథులు గా హాజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా డిసిపీ మాట్లాడుతూ....యువత,విద్యార్థులు కొంత మంది వ్యక్తుల స్వార్థం కారణంగా యువతకు మత్తు పదార్థాలకు బానిసలు మారుతున్నారు.దీనితో మత్తు పదార్థాల నిర్మూలించి మత్తు పదార్థాల రహిత రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ గా గుర్తింపు తీసుకరావడంతో పాటు యువత మత్తు పదార్థాలకు దూరం చేసి,వారిలో భవిష్యత్తు చిరుగించడం కొసం మత్తు పదార్థాలపై యువత,గంజాయి, మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకుమొదటి నుండి అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని డీసీపీ అన్నారు.గంజాయి, గుట్కా,సిగరేట్‌కు యువత బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్న తమైన స్థానాలకు ఎదగాలన్నారు.కొందరు విద్యార్థి దశలో వ్యసనాలకు బానిస అవుతున్నారని మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారుతుందని, వాటికి దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దు అని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని




సూచించారు.ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు.ఉన్నత శిఖరాలను అందుకోవాల్సిన యువకులు,వ్యసనాలకు బానిసలై జీవితాన్ని అంధకారం చేసుకుంటున్నారు. మత్తు కోసం అడ్డదార్లు తొక్కుతూ, మత్తులో చిత్తు అవుతున్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఎంతటి నేరానికైనా తెగిస్తున్నారు. యువత గంజాయికి బానిసలై జీవితాలు బలి చేసుకోకూడని,చేడు తిరుగుళ్ళు తిరగకుండ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి తల్లితండ్రుల కలలు, ఆశలను సాధించే దిశగా కెరీర్ పై దృష్టి సారించి చదువుకోవాలని సూచించారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. మత్తు పదార్థాలు



సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత,విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కొంతమంది చెడు వ్యసనాలు అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీస్ శాఖ నిత్యం గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం నిఘా ఉంటుందని,గంజాయి సాగు చేసినా, విక్రయించినా,రవాణా చేసినా సమాచారం ఉన్న పోలీస్ వారికి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్,నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బీభత్సానికి వృద్ధిరాలకి తీవ్ర గాయాలు

కురవి,నిజంచెపుతాం,ఆగస్టు,18: మహబూబాద్ జిల్లా ఉమ్మడి కురవి,సీరోల్ మండల కేంద్రంలోని కాంపెల్లి గ్రామానికి చెందిన గండి కౌసల్య 65 సం" కోతుల బీభత్సానికి కాళ్ళు చేతులను తీవ్ర గాయాలు చేయడంతో ఆపేద వృద్ధురాలని గోస చూడలేక అక్కడవున్న గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు ఆమెని మహబూబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఎమర్జెన్సీలో వృద్ధురాలకి అత్యవసర చికిత్స డాక్టర్లు అందించడం జరుగుతుంది.డోర్నకల్ నియోజకవర్గంలోని కోతులు మరియు కుక్కలు వీరావీహారం చేస్తున్నాయి ప్రజలు మండిపడుతున్నారు.వీటినుంచి రక్షించే నాధుడు లేడా మహాప్రభువు అంటూ ముసలి వారు చిన్నపిల్లలు వేడుకుంటున్నారు.స్కూల్ కి వెళ్లే విద్యార్థులు,వృద్ధులు ప్రతి ఒక్కరిని చీల్చి చెండాడుతున్నాయి,అని మా గోడు ఎవరికి పట్టదా అంటూ మొరపెట్టుకుంటున్నారు. ఇంతగానం వీటి నుండి హాని జరుగుతుందని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల అంతర్యం ఏమిటని చర్చించుకుంటున్నారు. చీమకుట్టిన వెంటనే చీమను చంపుతాం.అలాంటిది ప్రభుత్వానికి ఇంత జరుగుతున్న చీమకుట్టిన స్పర్శ కూడా లేకపోవడం ఏమిటని ప్రజలు అనుకుంటున్నారు.ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల ఇంత ఇబ్బందులు ఉన్న ప్రజలను పట్టించుకోవడం ప్రజల గోస



ఎందుకు అర్థం కావట్లేదని డోర్నకల్ ప్రజలు బహుమాటంగానే అనుకుంటున్నారు.వెంటనే ప్రభుత్వ వీటిపై సరైన నిర్ణయం తీసుకొని వెంటనే పరిష్కారం చూపాలని డోర్నకల్ ప్రజలు కోరుకుంటున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా.. కలసిన రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 18, నిజం న్యూస్ రామగుండం.రాష్ట్ర ముఖ్యమంత్రినీ ఎనుముల రేవంత్ రెడ్డిని,రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల శ్రీధర్ బాబు అమెరికా దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా శ్రీధర్ బాబుకి రాజ్ ఠాకూర్ కలిసి పూలబోకి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు సైతం శు భాకాంక్షలు తెలియజేశారు.కాగా రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చిన తెలంగాణకు రికార్డ్ స్థాయిలో పెట్టుబడుల వెల్లువ 36,000 కోట్లతో తిరగ రాయబడ్డ చరిత్ర అమెరికాలో 31,502 కోట్లు, దక్షిణ కొరియాలో 4,500 కోట్లు,25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు ముగించుకొని వచ్చిన, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎరువుల రేవంత్ రెడ్డి కి, మంత్రి శ్రీధర్ బాబుకి ఎమ్మెస్ రాజ్ ఠాగూర్ ధన్యవాదాలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**- సర్దార్ జయంతి వేడుకల్లో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్.**

కురవి,సిరోల్,నిజంచెపుతాం,ఆగస్టు,18:మహబూబాబాద్: సీరోలు మండలం కొత్తూరు (సి) గ్రామం లో గ్రామ గౌడ సంఘం నాయకులు బోమ్మగాని మల్సూరు గౌడ్ అధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...సుమారు 350 ఏళ్ల క్రితం ఆనాటి మొగల్ పాలకుల దౌర్జన్యాలకు,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మరాఠయోధుడు చత్రపతి శివాజీ సమకాలికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.ముఖ్యంగా తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను అరు నెలల పాటు పాలించిన గొప్ప బహుజన వీరులు అని అయన కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని అన్యాయాలు.అక్రమాలను ఎదురించాలని తెలిపారు.ఆయన జీవితం అందరికీ స్ఫూర్తి




దాయకమని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం కొత్తూరు (సి) గ్రామానికి చెందిన పలువురు పేద.బడుగు.బలహీన వర్గాలకు సహాయం చేసిన గుగులోతు కిషన్ నాయక్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి.నాయకులు మలిశెట్టి వేణు.పగడాల క్రిష్ణా రెడ్డి.వీరన్న.గ్రామ గౌడ నాయకులు కోంపెల్లి రాములు.తండ సీతరాములు. కోంపెల్లి మల్లయ్య.తండ బాబు గౌడ్.మద్దెల నరేష్.దయ్యాల వెంకటేష్.గుదె శ్రీకాంత్ . గ్రామ గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహణ

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టురీప్పో.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న.జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ,అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)ఎండేవిడ్,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న , కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న , గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న , గునిగంటి మోహన్ , సమ్మి గౌడ్ , డౌలాగర్ శంకర్ , గౌడ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అగస్టు 21న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయండి

**పిల్లి సుధాకర్, - రాష్ట్ర అద్యక్షులు, మాలమహానాడు వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి రాష్ట్ర కో.కన్వీనర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు18,( నిజం న్యూస్)ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకునే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పిస్తూ అగస్టు 1 న దేశ అత్యున్నత న్యాయస్థానం సూప్రీంకోర్టు 7 గురి దర్మాసనం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ,కోర్టు నిర్ణయాలల్లో రాజకీయ జోక్యంను వ్యతిరేఖిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు అగస్టు 21 జరిగే బంద్ కు వ్యాపార,వాణిజ్య రంగాలు,విద్యాసంస్థలు, ప్రైవేటు ఆర్టీసి యాజమాన్యంలుసహకరించాలని మాలమహానాడు రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన మాలమహానాడు జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడటంజరిగింది.రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాద్యం అని ప్రశ్నించారు, దళితుల్ని రాజ్యాదికారం నుండి దూరం చేసే ఈ కుట్రలను తిప్పికొట్టాలని అంబేద్కర్ వాదులను కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల బంద్ శాంతియుతంగా నిర్వహించాలని కోరారు.ఈసమావేశంలో జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర నాయకులు బెజ్జం ఐలయ్య, జిల్లా నాయకులు చిట్టిమళ్ళ మహేష్,కందుకూరి వెంకటాద్రి,బెజ్జం రమేష్,నాయిని భరత్,ప్రేమ్ కుమార్,దార సాత్విక్,చెదల యాకాంతం,గాజుల ఉప్పలయ్య,రాములు,మద్దెల రమేష్,బూర్గుల మోషయ్య,ఐలయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అగష్టు 18(నిజం న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు స్థానికులు కూచన సాంబయ్య గత సంవత్సరం అనారోగ్య కారణంగా హాస్పిటల్ లో చేరడం జరిగింది.అందుకు గాను వార్డు కౌన్సిలర్ వద్దకు కూచన సాంబయ్య భార్య కూచన సుగుణ రాగ అన్న హాస్పిటల్లో బాగా ఖర్చులు అయినాయి అని తెలియజేసిన వెంటనే నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి వారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మూడు హాస్పిటలకు సంబంధించిన మెడికల్ బిల్లులు పెట్టడం జరిగినది.ఆనాడు ఎలక్షన్ కోడ్ కారణంగా గతంలో రావాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆగిపోగా సాంబయ్య గారికి 3 చెక్కులు కింద 16000 రూపాయలు,13500 రూపాయలు,5500 రూపాయలు మొత్తం కలిపి 35000/- రూపాయలులి చెక్కులను వారికి అందజేసిన 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం. ఈ సందర్భంగా వారు మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మరియు స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది.

## లబ్ధి దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 18(నిజం న్యూస్ )నర్సంపేట శాసనసభ్యులు దొంతి.మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఉప్పరపల్లి గ్రామంలో ఇటివల అనారోగ్య సమస్యల వల్ల హాస్పిటల్ లో చికిత్స తీసుకున్న వారికి మంజూరైన సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులనుఅబ్బిధారులుఅడ్డగట్ల.మంజులదూలం.రాజు,రెడ్డబోయిన.కట్టయ్య,వట్టే.మధు కరరెడ్డి,పరికి.పెద్దమల్లయ్య,బానోత్.వీరు,రెడ్డబోయిన.ఎల్లమ్మ,ఊడుగుల.వేణు లకు అందచేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టే.తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమములో మాజీ ఉపసర్పంచ్ కాసాని.రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల.మల్లారెడ్డి,వట్టే.శ్రీనివాస్ రెడ్డి,పెరుమాండ్ల.సుదర్శన్ రెడ్డి,బల్గురి.నరేంధర్ రెడ్డి,బొమ్మెర.కొమ్మాలు,వికలాంగుల సంఘం నాయకులు మహబూబ్‌పాషా,మండ.నరేందర్,గుల్లపెల్లి.రమేష్,అడ్డగట్ల.రమేష్,కట్టమల్లు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం:ఆయుర్వేద మెడికల్ క్యాంప్



రామగుండం ఆగస్టు 18, నిజం న్యూస్. సింగరేణి సేవా సమితి ఆర్ జీ -వన్ ఏరియా ఆధ్వర్యంలో.. మాత రీసెర్చ్ ఇనిస్ట్యూట్ డాక్టర్ శ్రీ విశ్వనాథమూర్తి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆర్ సి ఓ ఏ క్లబ్ నందు, ఆయుర్వేద మెడికల్ క్యాంపును తేదీ 19- 8-2024 రోజున, ఉదయం 10 గంటల నుండి ,సాయంత్రం 6 గంటల వరకు, నిర్వహిస్తున్నారు. ఇట్టి మెడికల్ క్యాంపులో వివిధ రకాలైన అనారోగ్య సమస్యలు, చర్మవ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, థైరాడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, ఆస్తమా, స్త్రీల వ్యాధులు, ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధుల కోసం ఆయుర్వేద శిబిరం నిర్వహించుచున్నారు. ఇట్టి అవకాశము పారిశ్రామిక ప్రాంత ప్రజలు, సింగరేణి ఉద్యోగస్తులు, మరియు కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోగలరని తెలియ చేయడమైనది.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసులు



రామగుండం ఆగస్టు 18, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో శనివారం రోజున, కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని విలియం క్వార్టర్స్ నందు సైబర్ నేరాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించి, మహిళల మీద నేరాల నియంత్రణ భాగంగా ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రజలు ఎవరు కూడా అనుమానాస్పద ఫోన్ కాల్స్ ను లిఫ్ట్ చేయకుండా.. వారికి ఎటువంటి ఓటీపీలు చెప్పకుండా.. తగు జాగ్రత్త వహించాలి. మహిళలు తమకు ఏదైనా ప్రమాదం జరుగుచున్నదని అనుమానం ఉంటే వెంటనే 100 కు కాల్ చేసి తెలపాలని, ప్రజలు ఎవరు కూడా మాదక ద్రవ్యాలకు, గంజాయి కి బానిస కావొద్దు, అని వారి యొక్క పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని, చిన్నపిల్లలకు మోటార్ సైకిల్ ఇచ్చి ప్రమాదాలకు కారణం కాకుండా చూసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో ఒక సీసీ కెమెరా 100 మంది వ్యక్తులతో సమానం కావున,ఈ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని వివరించడం జరిగినది.సీసీ కెమెరాలు పెట్టుకోవడం వలన నేరస్తులు దొంగతనం చేయడానికి భయపడతారు,అని తెలపడం జరిగింది. సైబర్ నేరాల గురించి ఇతర నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన, ఏ.ఇంద్రసేనారెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్.

## గోదావరిఖని: బీఆర్ఎస్ ప్రధాన పార్టీ కార్యాలయంలో.. రక్షాబంధన్ వేడుకలు







రామగుండం ఆగస్టు 18, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయంలో.. పార్టీ నాయకులు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ వేడుకలలో.. ఆడబిడ్డలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు సమ్మెట స్వప్న, మామిడాల మాధవి, పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలకు రాఖీలు కట్టారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, చల్ల గురిగిల మొగిలి, చిలుకలపల్లి శ్రీనివాస్, కనక రాజ్, మహేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**- జమాండ్లపల్లి లో సర్దార్ సర్వా యి పాప వేడుకలను ఘనంగా జరగకుండా గౌడ కులస్తులు**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్ )మహబూబాబాద్ నియోజకవర్గంలోని జమాండ్లపల్లి లో బహుజన వీరుడు బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జమాండ్లపల్లి గ్రామంలో గౌడ కులస్తులు, యువకులు ర్యాలీగా బయలుదేరి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద గౌడ్ నిమ్మ నర్సయ్య గౌడ్, వార్డ్ కౌన్సలర్ బండి ఇందిర వెంకన్న గౌడ్, వెంకటస్వామి జుజ్జూరి, మారగాని సత్యం, బుర్ర వెంకటాద్రి,బుర్ర సుధాకర్, రావుల వెంకన్న,వేముల రమేష్, దొంతు రాజు ,బుర్ర వెంకన్న బుర్ర వెంకన్న, వేముల యాకయ్య, మరగాని సురేష్, నిమ్మ ప్రభాకర్, నిమ్మ శ్రీను, రేసు వీరన్న, ఎలి సైదులు, బుర్ర అశోక్,గంధసిరి నరేష్, మారగని విజయ్, గంధసిరి సందీప్, గుడికంటి రంజిత్, చీకటి అరుణ్ ,వరుణ్, చందు , శివ , హరినరీ, ఉమేష్, ప్రవీణ్, లు మరికొందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గండు కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వారి కృషిని, పట్టుదలను, వారు పోషించిన చారిత్రక పాత్రను ప్రతిఒక్కరు స్మరించు కోవాల్సిన తరుణమిది. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం. విశ్వ కీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించు కునేందుకు ప్రతి ఏటా వారి జయంతి, వేడుకలు జరుపుకుంటున్నాం అని తెలిపారు.

**గార్ల, ఆగస్టు 18, నిజం న్యూస్:-** మూడు శతాబ్దాల క్రితమే పోరాడిన తెలంగాణ గౌడ బిడ్డ, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం గార్ల మండల గౌడ సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ సమ్మయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో గార్ల మండల గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో భాగంగా పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అద్యక్షులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివశిస్తున్న గౌడ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి తక్షణమే ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు అందించాలని, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు తాళ్ళపల్లి కృష్ణ మండల సంఘం నాయకులు మండ రవి తోడేటి విజయరాముడు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కోల కుమార్, వెంకటరాజ్యం, ఉమేష్, కత్తి వెంకన్న తోడేటి రవి గనెబోయిన కుమారస్వామి, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు భూక్య నాగేశ్వరరావు, లెనిన్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం అయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**- బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు18(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామంలో గొర్రె శారద తన ఇద్దరు కుమారులు గొర్రె అజయ్, గొర్రె వినయ్ లు ఉమ్మడిగా ఉంటున్న ఇళ్లు ప్రమాదవశాత్తు శుక్రవారం కరెంటు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం కావడంతో పాటు ఆమె ఇద్దరు కుమారులు గొర్రె అజయ్, గొర్రె వినయ్ ల ఇంట్లో ఉన్న సామానులు పూర్తిగా కాలిపోయి బూడిద కావడంతో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ శనివారం రాత్రి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామంలో గొర్రె శారద ఆమె కుమారులతో ఉమ్మడిగా ఉంటున్న ఇళ్లు కరెంట్ షాట్ సర్క్యూట్ తో దగ్ధం కావడంతో ఇంట్లో ఉన్న వస్తువులు మొత్తం కాలి బూడిద అయ్యాయని దాంతో గొర్రె శారద ఆమె కుమారుల కుటుంబాలు వీధిన పడ్డాయని డ్యాగల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు పూర్తిగా కాలిపోవడంతో రెక్క ఆడితే గానీ డొక్క నిండని ఆ కుటుంబం వీధిన పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కూడా ఆ కుటుంబానికి సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, శీరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి కుమార్, కాలకొండ సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి..



చెన్నరావుపేటరిపోర్టర్ ఆగష్టు 18(నిజం న్యూస్ )చెన్నారవుపేట మండల కేంద్రానికి చెందిన లక్క శంకరయ్య ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయన స్వ గృహానికి చేరుకొని శంకరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు లక్క కుమారస్వామి లక్క విజయ్ లను పరామర్శించారు ..వీరి వెంట మండల అధ్యక్షుడు జిల్లా నాయకులు మండల నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**కొత్తగూడ సబ్ ఇన్స్పెక్టర్ పి, కుశ కుమార్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పోలీస్ స్టేషన్ పరిధి లోని వివిద వ్యక్తులు పోగొట్టుకున్న 60,000/- రూపాయలు విలువ గల (04) సెల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్స్ లను కనుగొని, పోగొట్టుకున్న వ్యక్తులకు వారి సెల్ ఫోన్ లను కొత్తగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. కుశ కుమార్ మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న నలుగురికి వారి ఫోన్లను బాధితులకు అప్పగించినారు. ఈ సందర్భంగా బాధితులు కొత్తగూడ ఎస్ఐ ని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.బిఎవరైనా మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి.బిమొబైల్ ఫోన్ పోయిన,చోరీకి గురైనా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్. జి ఓ వి. ఇన్ సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలిబిగుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్లు లింకులు ఓపెన్ చేయరాదు.బిసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని అన్నారు. సెల్ ఫోన్ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ లో శిక్షణ పొందిన ప్రత్యేక టీమ్ ఉందని అన్నారు. సి.పి.ఐ.ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కూడా చేస్తున్నామని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని, ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ ఎం ఈ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికిఅప్పగించాల్సిందిగా సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే మెసేజ్లు కానీ, లింక్స్ కానీ ఓపెన్ చేయరాదని, గుర్తుతెలియని(అనౌన్) ఆప్స్ ఇన్స్టాల్ చేయరాదని మరియు ఆన్లైన్లో లోన్లు ఇస్తాం, మీ మొబైల్ నెంబర్ పైన బహుమతులు వచ్చాయి, లాటరీ తగిలింది, ఉద్యోగాలు ఇస్తాం లాంటి మెసేజ్లు వచ్చినా కూడా వాటిని నమ్మరాదని, దానితోపాటు బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అయింది , మీ అకౌంట్ నెంబర్ పైన రివార్డ్ పాయింట్స్ పొందడానికి ఆప్ ని ఇన్స్టాల్ చేసుకోవడం లాంటి మెసేజ్లను నమ్మకూడదని, అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మొబైల్ నెంబర్ వచ్చిన ఓటిపిని అడుగుతారని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ఇవ్వరాదని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని, సైబర్ నేరానికి సంబంధించిన అన్ని ఆధారాలను పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని తెలియజేశారు.

## ట్రైని డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- కేంద్ర ప్రభుత్వం నిర్భయ, ఫోక్సో చట్టం పకడ్బందీగా అమలు చేయాలి.**
**- ఎస్ఎఫ్ఐ మహబూబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు.**




కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 18: ఎస్ఎఫ్ఐ కురవి మండల కేంద్రంలోని గుడిసెంటర్లోని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ..పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్కత్తా నగరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ట్రైనీ డాక్టర్ రెస్ట్ తీసుకుంటున్న సమయంలో కామాంధులు అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి అని అన్నారు. దేశంలో ప్రతిరోజు 80 మంది ఆడవారిపై అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నాయని మహిళా కమిషన్ చెప్పిన పరిస్థితి నెలకొన్నది. ఇంకా లెక్కలోకి రాని బాధితులు ఎంతమందో... మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంకా ఆడపిల్లల మీద అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్భయ, ఫోక్సో చట్టాలు పకడ్బందీగా అమలు చేయలేకపోతున్నారు. మహాత్మ గాంధీ గారు ఆరోజు ఒక మాట అన్నారు ఎప్పుడైతే ఆడపిల్ల అర్ధరాత్రి నడిరోడ్డు మీద నడుస్తుందో ధైర్యంగా..,అప్పుడే దేశానికి అసలైన స్వాతంత్రం వస్తుందని చెప్పారు. కానీ ఈ రోజులలో పట్ట బయటిలు కూడా ఆడపిల్లలు తిరగలేక అత్యాచారాలకు, హత్యలకు పాల్పడుతున్నారంటే దేశంలోని ప్రభుత్వాల పాలన మనం అర్థం చేసుకోవాలి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి మహిళల పట్ల చట్టాలు ఏవైతే ఉన్నాయో వాటిని పగడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ తరఫున డిమాండ్ చేస్తున్నాం. పేద ప్రజలు ప్రాణాలను కాపాడే ప్రభుత్వ వైద్యుల పరిస్థితే ఇలా ఉందంటే సామాన్య ఆడపిల్లల పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక వీరేందర్, నిమశెట్టి మురళి. నాయకులు అనిల్,పూజేష్,మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి సీతక్క

**- పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ భవనంను ప్రారంభించిన మంత్రి**




ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:స్థల, భవన నిర్మాణ దాతలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ,గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమనిరాష్ట్రపంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ఆదివారం వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయితీ భవనంను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయం ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం పెండింగ్లో ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, రెండు కోట్ల 15 లక్షల రూపాయల నిధులతో పాలంపేట రోడ్డు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని, స్మశాన వాటిక నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. మంచి, చెడు, ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక మహిళలకు మంత్రి సీతక్క రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా అందరూ ఆడబిడ్డల్ని గౌరవిస్తూ రక్షిస్తూ వారికి అండగా నిలుస్తూ అన్ని రంగాలల్లో వారికి ప్రోత్సాహం కల్పిస్తూ ఎదగనివ్వాలని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాలలో చాలా సంవత్సరాల క్రితం కొంతమంది దాతలు తమ భూమిని విరాళంగా ఇచ్చి గ్రామపంచాయతీ భవనాలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మించుటకు ఇచ్చి ప్రజల మనుషులను గెలుచుకునే వారని కానీ నేడు ఈ కాలంలో కూడా గ్రామ పంచాయతీ భవనం నకు భూమీ విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని, గ్రామం లో సొంత నిధులతో భూమి తో పాటూ భవనం నిర్మించి గ్రంథాలయం ఏర్పాటుచేసి బహుమానంగా విరాళంగా ఇచ్చిన తూడి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రంథాలయం గ్రామంలో అనేక మంది యువతకు ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, సి ఈ ఓ సంపత్ రావు, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డిడబ్లుఓ స్వర్ణ లత లీనినా, ఎం పి డి ఓ, ఎం పి ఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, స్థల, భవన నిర్మాణ దాతలు, తూడి రవీందర్ రెడ్డి, సుకేందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి, మందల లక్ష్మి (మాజీ సర్పంచ్) సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన మండల అధ్యక్షులుగా గూగులోతు సాయికుమార్ నాయక్ ఎన్నిక



గార్ల, ఆగస్టు 18, నిజం న్యూస్:- మహబూబాబాద్ జిల్లాలో సేవాలాల్ సేన జిల్లా సదస్సు ఆగస్టు 18న జరిగినది. సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజు నాయక్, అధ్యక్షతన జరిగిన సభలో గార్ల మండల అధ్యక్షులుగా అంజనాపురం తండా గ్రామానికి చెందిన, బంజారాల, బడుగు బలహీన వర్గాల కొరకు అనేక ఎల్లవేళలా అహర్నిశలు కృషి చేస్తున్న, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, గుగులోతు సాయికుమార్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరియు ఉపాధ్యక్షులు బానోతు శ్రీను నియమించడం జరిగింది. సంత సేవలాల్ ఆశయ సాధనకై పోరాడానికై, బంజారాల సమస్యల కొరకు నిత్యం, ఎల్లవేళలా వారి సమస్యల కోసం కృషి చేస్తానని నిత్యం వారికి అండగా ఉంటానని సాయికుమార్ నాయక్ తెలిపారు. సాయి కుమార్ ను ఎన్నికట్ చేసినందుకు పలువురు బంజారా పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సేవా సంస్థల వారు అభినందనలు తెలిపారు.

## నేడు ప్రజావాణి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్ 18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎం పి. డి. ఓ. లు, ఎం.పి. ఓ.లు తప్పకుండా హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## ఘనంగా దొంతి జన్మదిన వేడుకలు..



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 18(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలో ఈ రోజు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండల ప్రజల పక్షాన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య మాజీ సర్పంచ్ జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్ భద్రు నాయక్ రాంచంద్రు నాయక్ స్వామి నాయక్ నర్సయ్య మాజీ ఎంపీటీసీలు రమ భాయ్ మైబు సింగ్ రాథోడ్ ఆవుల రాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేంచ కుమారస్వామి కుండే కుమారస్వామి జోరు వీరయ్య కర్నాకర్ భూక్య సురేష్ కూస సుదర్శన్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు వీరస్వామి బాలు నాయక్ నర్సింహ హనుమ నాయక్ మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు రాజు రవి వెంకన్న శివ తదితరులు పాల్గొన్నారు..

## బహుజన విప్లవ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి వేడుకలు



కురవి, నిజంచెపుతాం, ఆగస్టు, 18: కురవి మండలంలోని తట్టుపెల్లి గ్రామంలో మండలం మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. ముంజాల రాజేందర్ గౌడ్,భద్ర సేన గౌడ్ మాట్లాడుతూ... బహుజన వీరుడు,సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలను కలుపు కొని గోల్కొండ కోట ను జయించి ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వయి పాపన్న గౌడ్,ఆయన చరిత్ర అందరికీ తెలియ చేసి...అలాంటి వీరున్ని.. అతని ఆశయాలను... కినసాగిస్తూ అతని బాటలో మన బహుజనుల రాజ్యాధికారా దిశగా యనించి...మానమేంతో...మన కంత వాటా.....రాజకీయ రిజర్వేషన్ లో మన వాటా ఏది... అనే దిశగా మనం నడవాలని మన బహుజనులు రాజ్యాధికారాం చేపట్టాలని అదిశగా.. ఉద్యమాలు, పోరాటాలు,చేయాలనీ,కాటామయ్య రక్షక కవచం (సేఫ్టీ కిట్టు ) అందరికి రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వాలని, ప్రతి గ్రామం లో 5ఎకరాల ల్యాండ్ ఇవ్వాలని,తాటి ఈత వనం ప్రభుత్వమే పెట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ తట్టుపల్లి గౌడ పెద్ద మనుషులు,గీత పని వరాల సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రామూర్తి గౌడ్, నక్క ఉప్పలయ్య గౌడ్, కత్తి వెంకన్న గౌడ్,గాలి చిన్న సైదులు గౌడ్,గౌని వెంకన్న గౌడ్, గౌని ఉప్పలయ్య గౌడ్, అంతటి సురేష్ గౌడ్, నర్సింగం లాలయ్య గౌడ్, అంతటి జానీ గౌడ్, గుండగని సురేష్ గౌడ్, దొంతు వెంకట నారాయణ గౌడ్, అంతటి రామచంద్రు గౌడ్, పాల్గొన్నారు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్, గౌరవ అధ్యక్షులు మద్యేల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, అధికార ప్రతినిధి లింగాల వీరబాద్రం గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షులు గాడిపెల్లి శేఖర్ గౌడ్, మహబూబాబాద్ టౌన్ ఇంచార్జ్ గుర్రం ముత్తిలింగం గౌడ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## చెన్నరావుపేట సొసైటీకి నేడు సెలవు

**చెన్నరావుపేటరిపోర్టర్ ఆగష్టు 18(నిజం న్యూస్ ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చెన్నారావుపేట రైతులకు తెలియజేయునది ఏమనగా నేడు అనగా19.08.2024 సోమవారం రోజున రాఖీ పౌర్ణమి సందర్భంగా సెలవు ఉన్నందున రైతులు గమనించగలరని సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తెలియచేశారు**

## మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలి,నెమలి అనిల్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 18,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ కమిటి విస్తరణ నియామక కార్యక్రమం నిర్వహించడం జరిగింది , ఈ మేరకు మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తాంద్ర శ్రీకాంత్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా దొంతి మధుసూదన్ రెడ్డి, మరియు విక్టరీ జోష్ , సంయుక్త కార్యదర్శిగా వి .శ్రీనివాస్ , నిర్వాహక కార్యదర్శిగా బ్రహ్మ చారి. లను నియమిస్తూ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నియామక పత్రాలని అందజేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి –బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బెల్లం శ్రీనివాస్ , రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం .సద్గుణ రావు , జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి , ఉప్పల్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్ , మల్లాపూర్ ఎస్ సి సెల్ అధ్యక్షులు యెడల మనోహర్ , డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు బి .సంపత్ గౌడ్ , జి .వినీష్ యాదవ్ , ఎం .జయంత్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి స్వల్ప వరద



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం, నిజం చెప్పుతాం న్యూస్ నిజంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ప్రాజెక్టులోకి 750 క్యూసెక్కుల స్వల్ప వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్ట్ ఏఈఈ శివ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.176 టీఎంసీల నీరు ఉంది అని ఆయన తెలిపారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్) బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి ఉత్సవాలు పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్, దివాకర్ సంజయ్ గనాటే పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ మాజీ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, గీతాంజలి రాష్ట్ర కన్వీనర్ పటేల్ వెంకటేష్ గౌడ్ కో కన్వీనర్ కిరణ్ గౌడ్ మీరయ్య కృష్ణ గౌడ్,

## గోపాల్పేట పట్టణంలో కోట మైసమ్మకు బోనాలు వెళ్లి మొక్కులు తీర్చుకున్న మహిళలు గ్రామ ప్రజలు



నిజం న్యూస్ గోపాల్పేట పూర్వం గోపాల్పేట సంస్థానం వారు గోపాల్పేట గ్రామం దుష్టశక్తుల నుండి సురక్షితంగా ఉండాలని గోపాల్పేట గ్రామం చుట్టూ కోట గోడను కట్టి కోట గోడకు మైసమ్మ తల్లిని ప్రతిష్టించి శ్రావణమాసంలో మొక్కర్తి లో మొదటి ఆదివారం కోట మైసమ్మ తల్లికి బోనాలు వెళ్లడం ఆనవైతిగా వస్తున్న సంప్రదాయం గోపాల్పేట గ్రామ ప్రజలను కాపాడే విధంగా గోపాల్పేట ప్రజల దీవెనలు అందుకుంటున్న కోట మైసమ్మ ప్రతి సంవత్సరం ఆదివారం బోనాలు వెళ్లిన తర్వాతనే పోచమ్మ తల్లికి బుధవారం బోనాలు వెళ్లే సంప్రదాయాన్ని పాటిస్తూ మొక్కులు తీర్చుకుంటున్న గోపాల్పేట మహిళలు యువకులు, పెద్దమనుషులు ప్రజలు మమ్మల్ని కాపాడుతల్లి అంటూ ముక్కులు తెచ్చుకుంటూ ఆశీర్వాదం తీసుకుంటున్న మహిళలు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



దమ్మపేట ఆగష్టు 18(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండల కేంద్రంలో గౌడ వీధి లో గల గౌడ సంక్షేమ సంఘం కార్యాలయం నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది.పాపన్న గౌడ్ పటానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జై అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్,దమ్మపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, మేరీ సంఘం నాయకులు రావెల్లి అజయ్ కుమార్,వాల్మీకి నాయకులు ఉలవల రాంబాబు,గొల్ల సంఘం సభ్యులు పాకనాటి శ్రీనివాసరావు,ముదిరాజ్ సంఘం సభ్యులు పిట్టల సతీష్, నవీన్,గౌడ పెద్దలు అత్తిలి శ్రీనివాసరావు,దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం పెద్దలు,సభ్యులు మరియు గౌడ యూత్ ,ఇతరులు పాల్గొనడం జరిగింది.

# మెడికల్ కళాశాల రోల్ మోడల్గా నిలవాలి

### - ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 (నిజం న్యూస్)నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. బుధవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలలో లెటర్ ఆఫ్ పర్మిషన్ వేడుకను ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కొన్ని వారాలలోనే ఎన్ ఎం సి( నేషనల్ మెడికల్ కౌన్సిల్) ఢిల్లీ బృందం నారాయణపేట మెడికల్ కళాశాల ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మెడికల్ కళాశాల ఏర్పాటులో గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి, ప్రిన్సిపల్ రాంకిషన్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో కొత్తగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, కళాశాలలో చేరబోయే మొదటి సంవత్సరం విద్యార్థులకు, కళాశాల ఏర్పాటుకు సమిష్టిగా కృషిచేసిన ప్రజా ప్రతినిధులు అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ... తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పుడు మెడికల్ కళాశాల భవన నిర్మాణం కొనసాగుతుండేదని, ప్రిన్సిపల్ కూడా అప్పుడే వచ్చారని తెలిపారు. అయితే మెడికల్ కళాశాల నిర్మాణం ఇంత తొందరగా పూర్తి అవుతుందని, ఎన్ఎంసి క్లియరెన్స్ వస్తుందని తాను



ఊహించలేదన్నారు. ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం పెద్ద ప్రాసెస్ అని తాను ఒక మెడికల్ స్టూడెంట్ గా ఉన్న అనుభవం తో చెబుతున్నానని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్, మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్, టీఎస్ ఎంఐడిసి ఈఈ ల జోష్ చూసి తాను పాత, కొత్త కలెక్టర్ల తో సమన్వయం చేసుకుని ఒక టీం వర్క్ చేయడం వల్లే కళాశాలకు ఎల్ఓపి వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇది కలలో కూడా ఊహించ లేదన్నారు. ఒకప్పుడు తమ తాత దివంగత చిట్టెం నర్సిరెడ్డి నారాయణపేట లో డిగ్రీ కళాశాల ప్రారంభించారని, ఎన్నో ఏళ్ల తర్వాత మళ్ళీ ధన్వాడకు డిగ్రీ కళాశాల వచ్చిందని గుర్తు చేశారు. నారాయణపేట మెడికల్ కళాశాలను రాష్ట్రంలోనే రోల్ మాడల్ గా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. మెడికల్ కళాశాలకు వచ్చిన వైద్య బృందానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ కళాశాలలో విధులు నిర్వహించేందుకు మిగతా వైద్యులు కూడా ఇక్కడికి వచ్చేందుకు సహకరించాలని ఆమె కోరారు. కొత్త మెడికల్ కళాశాల ద్వారా మెరుగైన వైద్య సేవలు జిల్లా ప్రజలకు, ముఖ్యంగా నారాయణ పేట నియోజకవర్గ ప్రజలకు అందుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాలకు కొత్తగా వచ్చిన వైద్యులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నారాయణపేటలో నిరుద్యోగులు చాలామంది ఉన్నారని, కొత్త కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అయితే కొత్తగా చేరిన వైద్యులు, సిబ్బంది, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు ఎక్కువ బాధ్యత ఉంటుందని, సెక్యూరిటీ చాలా ముఖ్యం అన్నారామె. మెడికల్ కళాశాల నిర్వహణ విషయంలో వైద్య నిపుణులకు తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కళాశాలలో పనిచేసేందుకు అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నామని, ఈ విషయంలో ఐఎంఏ అధ్యక్షుడు సహకరించి ప్రభుత్వ ఆసుపత్రి, కళాశాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. నారాయణపేట మెడికల్ కళాశాల లెటర్ ఆఫ్ పర్మిషన్ వేడుకను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. రామ్ కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, ఆర్ ఎం ఓ పావని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వేడుకలు..

### - నిరుపేదలు, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారు,తుంగతుర్తి రవి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)ఉప్పల్ డిపో ముందు ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలకు హాజరై వారికి పూలు వేసి నివాళి అర్పించిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుంగతుర్తి రవి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహానుభావున్ని స్మరించుకుంటున్నాము. సర్దార్ పాపన్న సాహసంతో, ధైర్యంతో నిండిన పోరాట యోధుడుగా, సామాజిక న్యాయం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి, తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం సాగించిన పోరాటం అక్షయంగా నిలిచిపోతుంది. ఆయన చేసిన సాహసాలు, తెగువ, నాయకత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. తాను సమానత్వం, సత్యం, ధర్మం కోసం చేసిన కృషి నేటి యువతకు



మార్గదర్శకంగా నిలుస్తుంది అని , “సర్దార్ పాపన్న అన్యాయానికి, ఆచారం పేరుతో జరుగుతున్న అణచివేతకు ఎదురు నిలిచి, న్యాయం, సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు. ఆయన చేసిన సేవలు, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. పాపన్న నిరుపేదలు, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారు. ఆయన ఆశయాలను కొనసాగించటం మన అందరి బాధ్యత,” అని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన కీర్తిని స్మరించుకుంటూ, తుంగతుర్తి రవి ఆయన ఆశయాలను కొనసాగించడం సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు దేవేందర్ గౌడ్,లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వేముల నాదం గౌడ్,బృందాకర్ గౌడ్, కొంపల్లి వెంకటేష్ గౌడ్ , యాదగిరి గౌడ్, శారదా గౌడ్, నందిత గౌడ్, దంతురి వెంకట్ గౌడ్, సోమేశ్ గౌడ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో ఘనంగా ప్రారంభమైన తీజ్ పండుగ ఉత్సవాలు..





### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్ భూక్య సుమన్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)బోడుప్పల్ నగర పాలక సంస్థ 21 డివిజన్ పరిధిలోని బాలాజీహిల్స్ లో బంజారా తీజ్ ఉత్సవ కమిటీ, బంజారాసేవాసంఘంల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించుకునే తీజ్ పండుగ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ముందుగా కార్పొరేటర్ సుమన్ నివాసంలో బంజారా ఆడపడుచులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నానబెట్టిన గోధుమలను బాజాభజంత్రీలతో మండపం వద్దకి తీసుకెళ్ళి తీజ్ పండుగను ప్రారంభించుకున్నారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ భూక్య సుమన్ మాట్లాడుతూ గోర్ బంజారాలు 9 రోజులపాటు ఎంతో పవిత్రంగా పూజించే తీజ్ పండుగను బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని బంజారా కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించు కోవాలని, ప్రతి బంజారా ఆడబిడ్డలు పాల్గొనాలని కోరుతూ, అందరికీ తీజ్ పండుగ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజారా తీజ్ పండుగ ఉత్సవ కమిటీ సభ్యులు, బంజారా సేవా సంఘం సభ్యులు, బంజారా పెద్దలు, బంజారా కుటుంబ సభ్యులు ముఖ్యంగా మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలూరుపాడు మండలాన్ని ఎడారి ప్రాంతంగా చేయకండి

### - మా మండలానికి నీళ్లు ఇచ్చిన తర్వాతనే వేరే వైపుకు మరలించండి

ఆగస్టు 18(నిజం చెప్పుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మహిళా సంఘాల నాయకురాల్లు వివిధ కుల సంఘాల నాయకులు వివిధ పార్టీ నాయకులు ఈరోజు జూలూరుపాడు మండలం వినోబా నగర్ లింకు కాలవవద్ద మాట్లాడుతూ 2005 సంవత్సరంలో దుమ్ముగూడెం ప్రాజెక్టుతో మొదలై మధ్యలో సీతారామ ప్రాజెక్టుగా అవతరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని సస్యశ్యామలం చేయాలని ఉద్దేశంతో తవ్వినటువంటి కాలవను కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా రూట్ మ్యాప్ తీసుకువచ్చి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని ఆలోచనతో వినోద్ నగర్ వద్ద నుండి ఖమ్మం కు కాలువ తవ్వుతున్నారు జూలూరుపాడు మండలాన్ని పంట కాలువల ద్వారా ప్రతి చెరువును నింపిన తర్వాతనే వేరే జిల్లాకు తరలించాలని మహిళ సంఘాలు కుల సంఘాల నాయకులు వివిధ పార్టీ నాయకులు అన్నారు లేనిపక్షంలో రైతులను వివిధ పార్టీలను వివిధ కుల సంఘాలను అన్నిటినీ కలుపుకొని భారీగా నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ గోర్ బంజారా



ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ మరియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మూడు నాగరాజ్ చౌహాన్ భానోత్ వీరన్న మరియు బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు టిడిపి నాయకులు కారం బాబు మరియు సేవాలాల్ సేన సంఘం మండల అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ పూణే పృధ్వి మరియు భారతీయ సర్వ సమాజ్ మహా సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కొడెం సీతాకుమారి మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ మహిళా అధ్యక్షురాలు కుదురుపాక నిర్మల సత్యవతి సీత తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోకపోతే పోరాటమే

### - గాయం తిరుపతిరావు (సీపీఎం మండల కార్యదర్శి)

పెనుబల్లి,ఆగస్టు,18,(నిజం న్యూస్ ) పెనుబల్లి మండల పరిధిలోని పార్థసారథిపురం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు నకిలీ విత్తనాల భారిన పడి మోసపోయిన రైతులను పరామర్శించారు.విత్తులు లేకుండా బెండ్లతో ఈనీన మొక్కజొన్న చేలను పరిశీలించారు.అనంతరం గాయం మాట్లాడుతూ మోసం చేసిన వ్యాపారులపై,విత్తన కంపెనీ పై అధికారులు చర్యలు



తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని లేకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,శివరావు,రాఘవులు పాల్గొన్నారు.

## కత్తి కంటే గొప్పది తైక్వాండో కరాటే మార్షల్ ఆర్ట్స్

### - సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ శ్రీనివాస్ యాదవ్

దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 18 (నిజం న్యూస్) ప్రమాదకర పరిస్థితులలో మనల్ని మనం కాపాడుకోవడానికి తైక్వాండో కరాటే మార్షల్ ఆర్ట్స్ ఉత్తమంగా నిలుస్తుందని సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో కోచులు శివ శంకర్ , రవి , పరశు రామ్ లు సీనియర్ మాస్టర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు ప్రధానం ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ మాస్టర్స్ పెంటన్న యాదవ్ , నరేందర్ సాగర్ మాట్లాడుతూ ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఒత్తిడి ఆందోళనలను తగ్గించడమే కాకుండా బలం, హార్ట్ ఫిట్నెస్, కోఆర్డినేషన్, బ్యాలెన్స్, యాక్టివ్ నెస్ ను మెరుగుపరుస్తుందని అన్నారు. ఆడవారికి కూడా కరాటే ఉత్తమంగా నిలుస్తుంది.ఈ రోజుల్లో ఎవరు లైంగిక దాడి చేస్తారో తెలియని పరిస్థితి కాబట్టి అనుకోని పరిస్థితుల నుంచి బయట పడేందుకు ఈ మార్షల్ ఆర్ట్స్ సహాయపడుతుందన్నారు. పంచ్ చేయడం, తన్నడం, ఇతరులను దగ్గరికి రానివ్వకుండా ఆపడం ఎలాగో నేర్చుకుంటూ.. కత్తి వంటి ఆయుధాలను ఎలా ఉపయోగించాలో కూడా తెలుసుకోవచ్చు అన్నారు. ప్రస్తుత సమాజంలో కరాటే ఒక గొప్ప కార్డియోవాస్కులర్ వ్యాయామంగా పేర్కొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ , నరేష్ నాయుడు , సంతోష్ యాదవ్ , రమేష్ రెడ్డి , శివ , వెంకటపతి, జగదీష్ , సురేష్ , అరిఫ్ , రవీందర్ , నవీన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు, అఖిల భారత గౌడ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు,వీరబోయిన రజిత






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,( నిజం న్యూస్)ఆదివారం రవీంద్ర భారతిలో బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374 వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో,రవాణా%ు%బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షులు జేఏసీ కో చైర్మన్ కూరెళ్ల వేములయ్య గౌడ్ తో కలిసి పాల్గొన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ కన్వీనర్,తెలంగాణ రాష్ట్ర అఖిల భారత గౌడ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలు వీరబోయిన రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు,